విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704735

చదవండి! కొత్తబాట రాజకీయ వార పత్రిక విడి ప్రతి 50 పైసలు

సంపుటి 25 సంచిక 253 | విజయవాడ 30-12-75 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

ఇవీలోకం

నాకేదోభయంగావుందన్నయ్య గారూ ఆయన భాగ్యలక్ష్మి, గృహలక్ష్మి, వరలక్ష్మి అని ద్రలోకలవరిస్తున్నారుతరచూ.

ఆర్టికల్-83

కామగాటమరు, డిసెంబరు 29

లోక్‌సభ పదవీకాలాన్ని పొడిగించేందుకు నిర్ణయించే రాజ్యాంగంలోని 83 వ ఆర్టికల్ ఈ క్రింది విధంగా వున్నది.

ప్రతినిధుల సభ ముందుగా రద్దు చేయబడకపోతే మొదటి సమావేశానికి నిర్ణయించబడిన తేదీ నుండి ఐదు సంవత్సరాల పాటు కొనసాగుతుంది అంతకు మించి వుండదు ఐదు సంవత్సరాల కాలం ముగియటంలోనే సభ దానంతట అదే రద్దు అవుతుంది.

అయితే అత్యవసర పరిస్థితి అమలులో వున్న సమయంలో యీ పదవీ కాలాన్ని చట్టంద్వారా ఒకసారి సంవత్సరానికి మించకుండా పార్లమెంటు పొడిగించవచ్చును. అయితే ఏ పరిస్థితులలోను, అత్యవసర పరిస్థితి ముగిసిన ఆరు నెలలకు మించి పదవీకాలాన్ని పొడిగించరాదు.

రాష్ట్రాల ప్రతినిధుల సభ (ఎగువ సభ-రాజ్యసభ) శాశ్వతమైంది. దాని సభ్యులలో మూడింట ఒకవంతు మంది ప్రతి రెండవ సంవత్సరంలోను పదవీ విరమణ చేస్తుంటారు. రాష్ట్రపతి ముందుగా రద్దు చేయనట్లయితే ప్రతినిధుల సభ ఐదు సంవత్సరాలపాటు వుంటుంది అత్యవసర పరిస్థితి ప్రకటించబడినప్పుడు మినహా ప్రతినిధుల సభ పదవీ కాలాన్ని పార్లమెంటు పొడిగించదు అత్యవసర పరిస్థితి వున్నప్పుడు మాత్రం ఒక సారికి సంవత్సరం పాటు పొడించవచ్చును అయితే పొడిగింపబడిన పార్లమెంటు అత్యవసర పరిస్థితి రద్దు అయిన తర్వాత ఆరు నెలలకు మించి పని చేయదు

ప్రస్తుతలోక్‌సభ కాలం ఏడాది పాటు పొడిగింపు

కాంగ్రెసుమహాసభల్లో రాజకీయపరిస్థితిపై ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానం సూచన

అధ్యక్షునిగా బారువా ఎన్నిక

కామగాటమారునగర్, డిసెంబరు 29

కాంగ్రెసుపార్టీ అధ్యక్షునిగా శ్రీ దేవకాంత్ బారువాను అఖిలభారతకాంగ్రెసుకమిటి సమావేశం నేడిక్కడ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

ఎన్నిక ఫలితాన్ని ప్రకటించిన తర్వాత శ్రీ బారువాను ప్రధానమంత్రి శ్రీమతిఇందిరా గాంధీ, కాంగ్రెసుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావులు అధ్యక్షస్థానం వద్దకు తీసుకువచ్చారు

అక్కడ శ్రీమతి గాంధీ నూతన అధ్యక్షునికి పూలమాలను వేశారు,

పతాకావిష్కరణ ఉత్సవం అనంతరం అధ్యక్షుని ఎన్నుకునేందుకు ఎ. ఐ. సి. సి. సమావేశమైంది.

వందేమాతరం గీతం ఆలాపించినతర్వాత ఎ. ఐ. సి. సి సమావేశం ప్రారంభమైంది. సమావేశం ప్రారంభానికి ముందు శ్రీమతి గాంధీ నాయకత్వాన్ని ప్రశంసిస్తు ఒకపాటను పాడారు.

ప్రతినిధుల హస్తధ్వనాల మధ్య శ్రీ బారువా పేరును శ్రీమతి గాంధీ ప్రతిపాదించారు కార్యవర్గ సభ్యులందరి తరపున పిదిశాంగమంత్రి శ్రీ పై. వి. చవాన్ బలపరిచారు.

రిటర్నింగ్ ఆఫీసర్‌గా వియమింపబడిన పి. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహారావు ఏకగ్రీవంగా శ్రీ బారువా ఎన్నికైనట్లు ప్రకటించారు.

కేంద్ర మంత్రివర్గంలో డాక్టర్ శంకరదయాళ్‌శర్మ గత అక్టోబరులో చేరడంతో తాత్కాలిక కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ బారువా నియమింపబడ్డారు.

ఎన్నిక అనంతరం శ్రీ బారువా ఏ. ఐ. సి. సి సమావేశంలో మాట్లాడుతూకాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నుకుని గౌరవించినందుకుగాను ఎ. ఐ. సి. సి సభ్యులకు కాంగ్రెసు కార్యవర్గసభ్యులకు శ్రీ బారువాకృతజ్ఞతలు తెలియచేశారు.

కాంగ్రెసుపార్టీని క్రియాశీలంగా చేయటంలోనూ సోషలిజంస్థాపనలో దానిని అపరణాత్మక సాధనంగా చేయటంలోనూ అన్ని ప్రయత్నాలు చేస్తానని శ్రీ బారువా అన్నారు.

కామగాటమారునగర్, డిసెంబరు 29

ప్రస్తుత లోక్‌సభ పదవీకాలాన్ని ఒక సంవత్సరం పొడిగించటంద్వారా ఎన్నికలను వాయిదా వేయాలనిసూచిస్తూ రాజకీయ పరిస్థితిపై కాంగ్రెసు కార్యవర్గం ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానంపై ఎ. ఐ. సి. సి. స్లీనరీ సమావేశ విషయ నిర్ణాయక కమిటి నేడు చర్చించటం ప్రారంభించింది.

రాజకీయ పరిస్థితి పై తీర్మానాన్ని ప్రతిపాదించిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే మాటాడుతూ ప్రస్తుత పరిస్థితిలో లోక్‌సభ పదవీకాలాన్ని పొడిగించటం అనివార్యమని అన్నారు.

అంతరంగిక, విదేశీ ప్రమాదం తొలగిపోయేవరకు అత్యవసర పరిస్థితిని కొనసాగించాలని తీర్మానంలో కోరారు. 1976 మార్చితో ముగిసే లోక్‌సభ పదవీకాలాన్ని ఒక సంవత్సరంపాటు పొడిగించేందుకు వీలుగా రాజ్యాంగంలోని 83 వ ఆర్టికల్ క్రింద అవసరమైనపర్యవసీతీసుకోవలసిందిగా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీని తీర్మానం కోరుతూంది.

ఈ ఆర్టికల్ క్రింద అత్యవసర పరిస్థితి అమలులో వున్నప్పుడు ఒక చట్టంచేయటం ద్వారా లోక్‌సభ పదవీ కాలాన్ని ఒక సంవత్సరానికి మించకుండా పొడిగించేందుకు పార్లమెంట్‌కు అధికారం వుంది.

ముసాయిదా తీర్మానం పార్లమెంటు పదవీకాలాన్ని పొడిగించాలని సూచించే పేరాగ్రాఫ్‌ను నిన్న రాత్రి కాంగ్రెసు పార్టీ కార్యవర్గం చేర్చింది

ముసాయిదా తీర్మానంలో చేర్చిన పేరాగ్రాఫ్‌లో యిలా పేర్కొన్నారు.

"ఈ పరిస్థితులు, వాస్తవాల దృష్ట్యా ఆర్థిక, రాజకీయ సుస్థిరతను తీసుకువచ్చేందుకుగాను ప్రస్తుత లోక్‌సభ పదవీ కాలాన్ని ఒక సంవత్సరంపాటు పొడిగించేందుకు ఆర్టికల్ 83 క్రింద అవసరమైన పర్యవసీతీసుకోవలసిందిగా పార్లమెంట్‌లోని కాంగ్రెసుపార్టీని కాంగ్రెసుపార్టి కోరుతున్నది.

భారతదేశంపై దెబ్బ తీసేందుకుగాను కాంగ్రెసుపై దాడికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చేసిన ప్రయత్నాలను శ్రీ సిద్ధార్థ శంకరరే ప్రస్తావిస్తూ దేశంలో అశాంతికాన్ని సృష్టించే అన్ని శక్తులకు అప్పటినుండి కాంగ్రెసుపై దాడి ఒక లక్ష్యంగా తయారైందన్నారు.

తమ విచ్ఛిన్నకర ప్రయోజనాలను సాధించుకునేందుకుగాను అధికారంనుండి కాంగ్రెసుపార్టిని తొలగించేందుకు అభివృద్ధి నిరోధక పాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని శ్రీ రే చెప్పారు.

అటువంటి శక్తులకు కాంగ్రెసు అనువు తివ్వదని, భారత్‌పై దెబ్బతీసేందుకు అవకాశం కల్పించదని శ్రీ రే పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెసు పార్టి ధ్వంసం చేసిందని కొంతమంది చేస్తున్న ప్రకటనను ప్రస్తావిస్తూ 'తాము నిర్మించిన దానినె ఎవరైనాధ్వంసం చేస్తారా? ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెసుపార్టీయే నిర్మించింది. అటువంటప్పుడు దానిని కాంగ్రెసుపార్టీ ఎలా ధ్వంసం చేస్తుంది?" అని శ్రీ రే ప్రశ్నించారు.

"ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థ మాజీవన విధానం. సోషలిజం మా లక్ష్యం" అని శ్రీ రే అన్నారు.

జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ సమితి ఏర్పాటు చేయకముందే దేశంలో గందరగోళాన్ని సృష్టించేందుకు ఆందోళనాదళ అభివృద్ధి నిరోధక శక్తులు చేతులు కలుపుతున్నాయని కాంగ్రెసుపార్టీ ప్రజలను హెచ్చరించింది

అత్యవసర పరిస్థితి ప్రకటనకు దారితీసిన పరిస్థితిని వివరిస్తూ 1969 లోనె అభివృద్ధి నిరోధక శక్తులను కాంగ్రెసుపార్టీ వదిలించు

(మిగతా 4 వ పేజీలో)

అత్యవసర పరిస్థితిని ఇప్పుడే ఎత్తివేసే సమస్య లేదు: ప్రధాని

కామగాటమారు, డిసెంబరు 29

అత్యవసర పరిస్థితిని యిప్పుడే తొలగించబోమనీ, దేశసమైక్యత, సమగ్రతల పరిరక్షణకు అవసరమయినంతకాలం అది కొనసాగుతుందని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ ప్రకటించారు.

"ఇందిరాగాంధిని రక్షించుకోవడానికి అత్యవసర పరిస్థితి పెట్టలేదు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి తలపడ్డ కొన్ని శక్తుల కుట్రలు భగ్నం చేయడానికే అది ప్రకటించామన్నారు.

ఎ.ఐ.సి.సి స్లీనరీ సమావేశంలో విషయ నిర్ణాయక కమిటి నుద్దేశించి ఆమె ప్రసంగించారు. దేశంలో క్రమశిక్షణ వచ్చింది గనుక అత్యవసర పరిస్థితి ఇక తొలగింపవచ్చని కాపాడిచేశారికి సమాధానమిస్తూ "ఒకరి ఇష్టా యిష్టాలమీద విధించడానికి ఎత్తేయడానికి అత్యవసర పరిస్థితిని ఏమన్నా అలవస్తువా?" అని ప్రశ్నించారు. "ఇదేమన్నా ఆటామషీనా?" అని అడిగారు

రాజకీయ తీర్మానంపై చర్చలో తోడ్పడ చేసుకొంటూ ఆమె ఈ ప్రసంగం చేశారు

ప్రతీప శక్తుల ధోరణి మారలేదు

ఎవరి చర్యలవల్ల అత్యవసర పరిస్థితి అనివార్యమైందో వారి ధోరణిలో స్పష్టమైన మార్పులేదు అందుకే ప్రస్తుతం అత్యవసర పరిస్థితి ఎత్తివేయడం సాధ్యంకాదని ఆమె వివరించారు

వినాశకరమైన ఆందోళనాధోరణిని ఎలా ఎదుర్కొనవలసివస్తుందో ఆమె ఉదాహరణ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వినాశకర శక్తులను అణచివేయాల్సి ఉంది ఇక్కడ చాలా మంది ముఖ్యమంత్రులు కూచుని ఉన్నారు జరగాల్సినంత వేగంగా పని జరగడం లేదు. ఒక ఇల్లు కట్టాలంటే ఎంతో డబ్బు కృషి, మరెంతో మంది మనుషులు అవసరం. కాని దానికి నిప్పు పెట్టాలంటే వంటిపిల్ల చాలునన్నారు.

శ్రీమతి గాంధీ మొదట హిందీలో, తర్వాత ఇంగ్లీషులో మొత్తం గంటసేపు ఉద్రేకపూరితమైన ప్రసంగం చేశారు.

రాజ్యాంగ సవరణకు పార్లమెంటుకు సర్వాధికారం

కాన్పూర్ పత్రికా సమావేశంలో శ్రీ డాంగే స్పష్టీకరణ

కాన్పూర్, డిసెంబరు 29

ప్రజల వాంఛలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటుకు పూర్తి అధికారం కలదని భారత కమ్యూనిస్టుపార్టి ఛైర్మన్ నేడిక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని క్రియాశీలమైన పత్రంగా పునర్వ్యవస్థీకరించే అవకాశం వున్న దృష్ట్యా, దానిని త్రోసిపుచ్చ వలసిన అవస్యకత లేదని ఆయన తెలిపారు.

వయోజన ఓటింగ్ ప్రాతిపదికపై ఎన్నుకోబడిన ఏ పార్లమెంటు అయినా రాజ్యాంగాన్ని సవరించి, అవసరమైన చట్టాలను ఆమోదించవచ్చునని శ్రీ డాంగే స్పష్టీకరించారు.

పై అంశాలదృష్ట్యా, రాజ్యాంగాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు కొత్త కాన్‌స్టిట్యుయంటీ అసెంబ్లీని ఎన్నుకు చేయవలసిన అగత్యం తలెత్తదని ఆయన తెలిపారు.

దేశంలో అధ్యక్షతరహా ప్రభుత్వంవుండాలనే సూచన అసలు పరిశీలించటానికి కూడ తగినటువంటిది కాదని శ్రీ డాంగే అన్నారు.

దృఢమైన అభిప్రాయం ఉన్నట్లయితే పార్లమెంటరీ వ్యవస్థనే ఆర్థిక - సామాజిక పరివర్తనకు బలమైన సాధనంగా చేయవచ్చు

గుణాత్మక మార్పుతెచ్చిన అత్యవసర పరిస్థితి

రాజకీయ తీర్మానంపై చర్చలో పాల్గొంటూ కాశ్మీర్ మాజీముఖ్యమంత్రి శ్రీ ఖాశింప్రకటన

కామగాటమారునగర్, డిసెంబరు 29

అత్యవసర పరిస్థితి ప్రకటనతో దేశంలో గుణాత్మక మార్పువచ్చిందని కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ మీర్‌ఖాశిం రాజకీయ తీర్మానంపై చర్చలో పాల్గొంటూఅన్నారు

సరిహద్దులలో వున్న పరిస్థితి దృష్ట్యా అత్యవసర పరిస్థితిని సడలించే సమయం ఇంకా రాలేదని ఆయనన్నారు.

ప్రతిపక్ష పార్టీలకు స్వంతంగా ఒక సిద్ధాంతమంటూ లేదు. వారికున్న లక్ష్యమల్లా కాంగ్రెసు దెబ్బతినే నిలబడింతో దాని సంతత వ్యతిరేకించటమే. నిస్సహాయమయిన పార్టీలు హింసాయుత పద్ధతులను చేపట్టాయి విద్యార్థులను రెచ్చగొడుతున్నాయి. వామ్మెలు జరుపుతున్నాయి అయితే ప్రభుత్వం సకాలంలో తీసుకున్న చర్యలు పరిస్థితిపండి దేశాన్ని రక్షించాయి. ప్రజల రోదనలు ప్రభుత్వం తీసుకున్న చర్యలు సరైన పని చేసినట్టు చేశాయి అని అన్నారు.

రాజ్యాంగాన్ని పునఃపరిశీలించాలనే సూచనను, లోక్‌సభ పదవీ కాలాన్ని పొడిగించాలని సూచనను అయన బలపరిచారు.

వంశాలకు చెందిన ప్రెస్. ఏ మిత్రులో మాట్లాడుతూ రాజకీయ తీర్మానం ఒక చారిత్రాత్మక పత్రం అని అభివర్ణించారు

మాజీ కేంద్రమంత్రి శ్రీ మహావీర్‌త్యాగి మాట్లాడుతూ పేదల పేదలకు వెళ్ళేందుకు భయపడి లేదా మరో సంవత్సరం అధికారంలో వుండాలనే ఇచ్ఛేతోనో ఎన్నికలు వాయిదావేయటం లేదన్నారు.

ఏమిటి సంపు వ్యవస్థీకరణకు సృష్టించిన పరిస్థితి యింకా అదుపులోకి రానందునే ఎన్నికలు వాయిదా వేయాలని అభిప్రాయపడుతున్నారు.

మహాసభ విశేషాలు

కామగాటమారునగర్, డిసెంబరు 29

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఈ రోజు ఉదయం జరిగిన పలాకా ఏష్కరణ సభకు సాంప్రదాయక పంజాబీ మహిళల దుస్తులలో వచ్చారు

శ్రీమతి గాంధీ సాల్వార్, కుర్తా, షాల్ వేసుకున్నారు. ఆమె వెంట కుమారుడు సంజయ్‌గాంధీ, కోడలు మేనకా గాంధీలున్నారు.

పంజాబీ మహిళలవలె షాల్‌నుతలపై కప్పుకున్న శ్రీమతిగాంధీ హస్తధ్వనాలు చేస్తూ ఆహ్వానం పలికినవారికి ముకుళిత హస్తాలతో కృతజ్ఞతలు తెలియచేశారు

* * *

ఎ.ఐ.సి.సి. సభలలో మొదటిసారిగా వేదికపై విదేశ ప్రతినిధులను, నాయకులను గుర్తించారు చేశారు.

గతంలో వేదికపై మొత్తటివరుసలు, దిండ్లు వేసేవారు.

* * *

వేదిక వెనుక మహాత్మా గాంధీ జవహర్‌లాల్ నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధీల పెద్ద చిత్రపటాలను ఏర్పాటు చేశారు.

40 వేల మంది కూర్చునేటుకు వీలుగా వున్న మొత్తం మహాసభల పెండాల్‌ను త్రివర్ణ పతాకాలతో అలంకరించారు.

మహాసభ ప్రారంభంలో వందేమాతరం గీతం పాడిన తర్వాత "ఇందిరా హిందుస్థాన్ జిందాబాద్" (ఇందిరాదే భారతదేశమై పోయింది) అనే పాటను కోరస్‌గా పాడారు.

భారత భవితవ్యంతో ముడిపడ్డ కాంగ్రెసుపార్టీ భవితవ్యం

రాజకీయ తీర్మానంలో వివరణ

కామగాటమారునగర్, డిసెంబర్ 29

భారతదేశ భవితవ్యం భారత జాతీయ కాంగ్రెసు భవితవ్యంతో ముడిపడివున్నదని నిర్ణయక కమిటీ సమావేశానికి సమర్పించబడిన రాజకీయ తీర్మానంలో పేర్కొన్నారు.

గత 90 ఏళ్ళ భారతదేశం చరిత్ర అంటే కాంగ్రెసు చరిత్రనని శ్రీ రే అన్నారు.

కాంగ్రెసుపార్టీ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని, సాధించడమేకాక స్వాతంత్ర్యాన్ని సంరక్షించి పెంపొందించి కాపాడే "ఏకైక పార్టీ" దూసు ధాన్యందన్నారు" ఎన్నో పార్టీలు పుట్టాయనీ యా దేశ భద్రత అనే స్థిర సంకల్పంతో ఎత్తైన పార్టీ కాంగ్రెసనని కాంగ్రెసు నాశనమైతే దేశంకూడా పిచ్చిన్నమై పోతుందని శ్రీ రే చెప్పారు.

అత్యవసర పరిస్థితి అన్ని విభాగాల న్యాయబద్ధమైనదనని శ్రీ రే స్పష్టీకరించారు దేశానికి లంతటి బహిర్ ప్రమాదాలు తొలగిపోయేదాకా అత్యవసర పరిస్థితి కొనసాగాలని శ్రీ రే ఉద్ఘాటించారు అవసరం తీరిన వెంటనే ప్రధాని శ్రీమతి గాంధీ అత్యవసర పరిస్థితిని రద్దు చేస్తానన్న వాగ్దానం తన దగ్గర వున్నదన్నారు.

అత్యవసర పరిస్థితి కొనసాగింపు కాంగ్రెసు వాదులు హర్షధ్వానాలు చేయడమే కాదు ఏకి ఏమైనా హస్తవాసిని ఎదుర్కొంటే తప్పదని ఆయన హెచ్చరించారు

అధికారంలో ఉన్న పక్షపాతాన్ని దూరి కొట్టడానికి ప్రతిపక్షాలు ప్రజాతంత్రేతర పద్ధతులు అవలంబిస్తూంటే ఏకీభవం ప్రధాన మంత్రి అయిన శ్రీమతి గాంధీకంటెఎక్కువ సంయమనం పాటించలేరన్నారు

కాంగ్రెసు కమిటీల పదవీకాలం పొడిగింపు

కామగాటమారునగర్, డిసెంబరు 29

అఖిలభారత కాంగ్రెసు కమిటీ, దాని క్రింద వున్న ఇతర కమిటీలు, అలాగే ఇతర ఆఫీసు బేరర్ల పదవీ కాలాన్ని పొడిగిస్తూ నిర్ణయక కమిటీ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పార్టీ పార్టీ ఎన్నికలు జరిగే వరకు వీటి పదవీకాలం పొడిగించటం జరిగింది

1975 లో పార్టీలో ఎటువంటి ఎన్నికలు జరగనందున యీ ఏర్పాటు చేయవలసి వచ్చింది.

గత సంవత్సరం జూలై 25 న ఎ. ఐ. సి. సి పార్టీ నిబంధనావళికి చేసిన సవరణలను విషయ నిర్ణాయక కమిటీ ధృవీకరించింది

ఎ. ఐ. సి. సి. సమావేశ నిర్వహణకు సంబంధించి పార్టీ నిబంధనావళిలోని కొన్ని నిబంధనలను సవరిస్తూ సరో తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

1976 లో ఎ. ఐ. సి. సి. సమావేశం జరగనందున నిబంధనల సడలింపు అవసరమైంది పార్టీ నిబంధనావళి ప్రకారం సంవత్సరంలో రెండు సార్లు ఏ. ఐ. సి సి సమావేశాలు జరగాలి.

న్యూఢిల్లీ, డిసెంబరు 29

శ్రీ ఎ. జి. గోబిరాను నైజీరియాలో భారత హైకమిషనర్‌గా నియమించారు.

రాంపూర్ వద్ద రైళ్లు ఢీ

18 మందికి గాయాలు

కలకత్తా, డిసెంబరు 29

తూర్పు రైల్వేలోని రాంపూరుహాట్ రైల్వే జంక్షన్‌ల మధ్య అస్సాం మెయిల్, హౌరా-ఢిల్లి ఎక్స్‌ప్రెసులు ఈరోజు తెల్లవారుజామున 5.30 గంటలకు ఢీకొన్న ఫలితంగా 18 మందికి గాయాలు తగిలాయి

గాయాలు తగిలిన వారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని తూర్పు రైల్వే అధికారులు తెలియజేశారు.

ప్రమాద ఫలితంగా అస్సాం మెయిల్ గార్డు బోగీ, దానికి ముందునున్న బోగీలు పట్టాలుతప్పి క్రింద పడిపోయాయి.

ప్రమాదం జరగటంవల్ల ఈ జంక్షన్‌లోని రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది

హిందుస్తాన్ షిప్‌యార్డుకు రు.1.5 కోట్లు లాభం

న్యూఢిల్లీ, డిసెంబరు 29

1974-75 సంవత్సరంలో హిందుస్థాన్ షిప్ యార్డుకు రు. 1.5 కోట్ల నికర ఆదాయం లభించింది

ఈ విషయాన్ని పదవీ విరమణ చేస్తున్న హిందూస్థాన్ షిప్‌యార్డు చైర్మన్, మేనేజింగు డైరెక్టరు శ్రీ బాలకృష్ణశెట్టి కంపెనీ వార్షిక జనరల్ బాడీసమావేశంలో తెలుపుతూ షిప్‌యార్డు డెలివరీ చేసిన మూడు నౌకలకు యజమానులు పెంచిన ధరలు చెల్లించడానికి అంగీకరించడంవలన ఇది సాధ్యపడిందని అన్నారు.

1971 లో నిర్ణయించిన ధరలపై కుదుర్చుకున్న కాంట్రాక్టులు, ప్రస్తుతం పెరిగిన ధరల దృష్ట్యా వాటి విలువను పెంచాల్సిందిగా 8 మంది నౌకా యజమానులు మా కంపెనీ కోరిందని ఆయన తెల్పారు.

ఈ విషయంలో నౌకా యజమానుల, షిప్‌యార్డు ప్రతినిధుల మధ్య నౌకా రవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సంప్రదింపులు జరిగాయని పై 8 నౌకా కంపెనీల్లో 4 నౌకా కంపెనీలు సరైన ధర చెల్లించడానికి అంగీకరించాయని తెలిపారు.

ప్రకటించిన 11 సీట్లలో జనతాఫ్రంట్‌కు 10 స్థానాలు

అహ్మదాబాద్, డిసెంబరు 29

అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిన్న జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు ప్రారంభమైంది. ఇంతవరకు ప్రకటించిన 11 స్థానాలలో 10 స్థానాలను జనతాఫ్రంట్ దెలుచుకున్నది. మిగతా స్థానాన్ని కాంగ్రెసు గెలుచుకున్నది

గెలుపొందిన 10 మందిలో ముగ్గురు మాజీ కౌన్సిలర్లు మొత్తం పది స్థానాలలో అయిదు జనసంఘ్, మూడు లోక్‌దళ్, రెండు ఎస్. పి లు గెలుచుకున్నాయి.

చట్టాన్ని సవరించేదాకా

పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికల ప్రసక్తి లేదు

రాష్ట్రమంత్రి శ్రీ లక్ష్మణదాస్ ప్రకటన

హైదరాబాద్ డిసెంబరు 29

పంచాయతీరాజ్ చట్టానికి ప్రతిపాదించబడిన సవరణలు ఆమోదింపబడేదాకా పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరిపే పేదిలేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ యల్. లక్ష్మణదాస్ తెలియజేశారు.

పత్రికా విలేకరులతో నేడిక్కడ ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్ చట్టం సవరించుటకు ప్రతిపాదించబడిన సవరణలను ఆమోదించు సెలెక్టు కమిటీ పరిశీలనను దాదాపు పూర్తిచేసిందని అన్నారు. జనవరి 21 నుండి ప్రారంభంకానున్న రాష్ట్ర శాసనసభ సమావేశంలో సవరణ బిల్లును ప్రతిపాదించడం జరుగుతుందని అన్నారు

పంచాయతీలు, పంచాయతి సమితులు గడువును వచ్చే జూన్ చివరకు జిల్లా పరిషత్‌ల గడువును ఫిబ్రవరి 9 వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేసిందని అన్నారు.

ఆర్డినెన్సు క్రింద ఏ పంచాయతీ సంస్థ పదవీ కాలం ముగిసినా, దానికి ప్రత్యేక అధికారిని నియమించేందుకు ప్రభుత్వానికి అధికారాలు లభించాయని అన్నారు

ప్రస్తుతం సవరణలను పరిశీలిస్తున్న జాయింట్ సెలెక్టు కమిటి జనవరి 6 వ తేదీ నుండి హైదరాబాద్‌లో స్టడీ అక్కడి పంచాయతీ సంస్థల పనితీరును అధ్యయనం చేయగలదని చెప్పారు కమిటి తిరిగివచ్చిన అనంతరం బిల్లును తుది రూపం యిచ్చి, శాసనసభలో ప్రవేశపెడతామని అన్నారు.

గాయత్రీదేవి రాజకీయ సన్యాసం

కామగాటమారునగరి, డిసెంబరు 29

ప్రస్తుతం నిర్వహించలోవున్న రాజమాత గాయత్రీదేవి రాజకీయాలనుండి విరమించుకోవాలని భావిస్తున్నారు.

శ్రీమతి గాయత్రీదేవి తమ అభిప్రాయాన్ని ప్రధానమంత్రికి తెలియచేసినట్లు తెలుస్తున్నది.

జనవరి ప్రారంభంలో మార్కెటుకు జనతా వస్త్రాల విడుదల

జాతీయ జౌళికార్పొరేషన్‌చే ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 29

జాతీయ జౌళి కార్పొరేషన్ త్వరలో కొత్తరకం బట్ట 'జనతా వస్త్రాలు' మార్కెటులో ప్రవేశ పెట్టనుంది

కంట్రోలు వస్త్రాలకంటే కొత్తరకం వస్త్రాలు నాణ్యంగావుండి వాటికంటె 15 నుండి 20 శాతం వరకు ధర ఎక్కువగా వుంటాయి. జాతీయజౌళి కార్పొరేషన్ త్రీపైన వస్త్రానికి గురవుతున్న దృష్ట్యా ప్రభుత్వం కంట్రోలు బట్ట ఉత్పత్తినుండి జౌళి కార్పొరేషన్‌ను యిటీవల మినహాయింపు యిచ్చింది

లోగడ ఉత్పత్తి చేసినట్లు, జాతీయ జౌళి కార్పొరేషన్ 5 6 రకాల కంట్రోలు బట్టలు, ఇసుకు, ఖద్దరు 15 నుండి 20 రకాల బట్టలు ఉత్పత్తిచేస్తోంది. వాటిలో అపేక్ష పాప్లిన్ కలర్ బట్టలు వుంటాయి

జనతా వస్త్రం రకం మీటరు రు 2.50 నుండి 4.50 వరకు ఉంటుంది. వివిధ రకాలలో విశ్వాసం కలగచేసేందుకుగాను, బట్టమీద ధరలు ముద్రిస్తుంది అధరలలో ఎక్సైజ్ డ్యూటీ చిల్లర ధర కూడా ముద్రింపబడతాయి.

ఈ కొత్త తరహా బట్ట ప్రైవేటు వర్తకులకు యివ్వబడదు జాతీయ జౌళి కార్పొరేషన్ చిల్లర ఏజెన్సీలద్వారా యీ బట్ట అమ్మింపబడుతుంది తర్వాత జనతావస్త్రాలు సహకార సంస్థలలో కూడా అమ్మేందుకు అనుమతి యివ్వబడుతుంది.

జాతీయ జౌళి కార్పొరేషన్ క్రింద 16 మిల్లులు తొలితరగా బట్ట ఉత్పత్తి ప్రారంభించాయి 1976 వ సంవత్సరాంతానికి 1 5 నుండి 2 0 కోట్ల మీటర్ల జనతా వస్త్రం ఉత్పత్తి చేయాలని భావిస్తోంది.

క్రమేణా జాతీయ జౌళి కార్పొరేషన్ ఉత్పత్తిలో జనతా వస్త్రాల ఉత్పత్తి 25 శాతానికి పెంచుతుంది-అంటే సంవత్సరానికి 20 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తి చేస్తుంది. జనతా వస్త్రాలు వచ్చేనెల ప్రారంభంలోనే మార్కెటుకు విడుదల చేయబడతాయి.

(ఐ. పి. ఎ.)

ఫోన్: 742 0 (గ్రామ) PRECISION

శ్రీ దుర్గా డీసెల్ హౌస్

ఆధర్‌రైజ్డు మైకో బాష్ సర్వీస్ పాయింట్

గోపాలరెడ్డి రోడ్ విజయవాడ-520002

ఫెర్గూసన్, ఇంటర్నేషనల్, ఫోర్డు 3000, ఎస్కార్ట్, అర్సస్ జెటార్. హిందుస్తాన్, టైలారస్. కిర్లోస్కర్, యు. 500 ట్రాక్టర్ పంపులు, దంపర్ల వి, రోడ్ రోల్స్ వి, లాంచీలవి, పెర్కిన్సు, బెంజి లేలాండ్. బెడ్‌ఫోర్డు మెడోస్, మెటడార్, స్టాండర్డు-20, మహీంద్రాజీప్. పెర్కిన్సు రాకెట్ ఇంజన్ల పంపులు కేలిబ్రేషన్ చేసెదము పెట్టర్, లిస్టర్ మొదలైన ఆయిల్ ఇంజన్ల పంపులు కూడా రిపేరు చేసెదము.

అరుగుదల తక్కువగా ఉన్న నాజిల్సు రీకండిషన్ చేసెదము.

మైకో కంపెనీవారి ఎలిమెంట్లు, నాజిల్సు, డెలివరీ వాల్వులు, డీసెల్ మరియు ఇంజన్ ఆయిల్ ఫిల్టరీ ఇన్‌సర్టులు మావద్ద లభించును.

విశాలాంధ్ర

1975 డిసెంబరు 30 మంగళవారం

ఘోరకలి

బీహార్ రాష్ట్రంలో ధనబాద్ వద్ద ఛాసనాలా బొగ్గు గనుల్లో మొన్న జరిగిన ప్రమాదం హృదయ విదారకమైన ఘోరసంఘటన. 20 మంది ఆఫీసర్లు, ముగ్గురు ఇంజనీర్లు, అనేక మంది సూపర్‌వైజరీ సిబ్బందితోసహా 372 మంది గనిలో పూడిపోయారు. 11 కోట్ల గాలన్‌ల నీరు యీ గనిలోనికి ప్రవేశించిన ఫలితంగా జరిగిన యీ ఘోరకలిలో ఎంతమంది జీవించివున్నారో చెప్పడం కష్టమనీ, మృతుల సంఖ్య హెచ్చుగానే వుండవచ్చునని బీహార్ ప్రధాన కార్యదర్శి శ్రీ శరణ్ సింగ్ చెప్పారు.

బొగ్గుగనిలో 'సజీవ సమాధి'లోవున్న వారిని బయటకు లాగేందుకు అత్యవసర ప్రాతిపదికగా చర్యలు తీసుకోబడినాయి. నీరు తోడివేయడానికి 24 గంటలు పని జరుగుతున్నది. అధికారుల అంచనా ప్రకారం నీరు పూర్తిగా బయటకు తోడడానికి కనీసం 10 రోజులు పట్టవచ్చునని తెలుస్తున్నది. గనిలో కూరుకొనిపోయిన వారి కుటుంబాలు తల్లడిల్లిపోతున్నాయి. వారిని వేదనవర్ణనాతీతం. కేంద్రమంత్రులు శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ రఘునాథ రెడ్డి ప్రమాదస్థలంలో వుండి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

ఇలాంటి అతి విషాదకరమైన ప్రమాదం యిటీవల ఎన్నడూ జరగలేదు. డిసెంబరు 5 నుండి 21 వరకు 17 రోజుల్లో అసన్‌సోల్ ప్రాంతం బొగ్గుగనుల్లో జరిగిన ప్రమాదాల్లో 17 మంది చనిపోయారు. 1973 లో బొగ్గుగనుల ప్రమాదంలో మరణించిన వారిసంఖ్య 183 1974 లో మృతులసంఖ్య 211 కు పెరిగింది. 1975 నవంబరు వరకు యీ ప్రమాదాల్లో 215 మంది చనిపోయారు.

బొగ్గుగనుల్లో పని మృత్యువుతో పోరాటం వంటిది. దిన గండంతో కూడుకొన్న యీ 'మృత్యుగహ్వరాల్లో' పని చేయడం అంత తేలికైన పనికూడా కాదు. అందుకే కార్మికవర్గం అతి ప్రమాదకరమైన బొగ్గుగనుల్లో తగువిధంగా ప్రమాదాల నివారణ చర్యలకు ప్రాధాన్యత నివ్వాలని పదేపదే డిమాండ్ చేస్తున్నది. బొగ్గుగనుల్లో యిలాంటి అవాంతరాల నివారణకు శాస్త్రీయమైన కట్టుదిట్టాలు చేయాలనీ, యిటీవల జరిగిన గని ప్రమాదాలపై విచారణ జరిపించడానికి చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.టి.యు.సి నాయకత్వానవున్న కాలరీ మజ్‌దూర్ సభ మరీమరీ డిమాండ్ చేసింది. డిసెంబరు 5 న అధునాతనమైన నర్గ్రాస్ దుర్ఘటనపై విచారణ జరిపించాలని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు, కాలరీ మజ్‌దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ కల్యాణ్ రాయ్ చేసిన విజ్ఞప్తిని అధికారులు పెడచెవిన పెట్టారు. ఈ సమస్యపై జనవరి 6 న సామూహిక నిరాహారదీక్ష నిర్వహించాలని సి. యు. యస్. నిర్ణయించి దంటే ప్రమాదాలు జరుగుతున్నతీరుపట్ల, ప్రమాద నివారణ చర్యల ప్రాధాన్యతపట్ల కార్మికవర్గం ఎంతఅప్రమత్తంగా వున్నదో అర్థంచేసుకోవచ్చు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే ప్రభుత్వ నేరస్థ విధానాలే, పట్టీపట్టని వైఖరులే యీ ప్రమాదాలకు కారణం అని స్పష్టీకరించవలసివుంది.

ధన్‌బాద్ బొగ్గుగనుల ప్రమాదానికి కారణమైనఅంశాలను పరిశీలించడానికి ఉన్నతాధికార సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇంకా నజీవసమాధిలోవున్నవారి కుటుంబాలకు నష్టపరిహారం యిచ్చారు. ఇలా దర్యాప్తులు, నష్టపరిహారాలు యిచ్చుకుంటూపోతారా? లేక యిలాంటి అతిప్రమాదకరమైన ఘటనల నివారణకు చర్యలు తీసుకుంటారా? ప్రమాద నివారణా ప్రయత్నాలలో భాగంగా, గనుల్లో ముందుగా చేసే తనిఖీ, పరిశీలనవంటి కార్యకలాపాల్లో కార్మిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలన్న కార్మికుల డిమాండ్‌ను తక్షణం ఆమోదించాలి.

ప్రకృతి రహస్యాలను బద్దలుచేసి అమూల్యమైన ఖనిజ సంపదను వెలికి లాగే శ్రామికయోధులను అపహాస్యం చేసే విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం నేరం. బాధ్యతలను గుర్తించి ప్రభుత్వం తీసుకోవలసిన తక్షణ చర్యలలో ఏమాత్రం జాప్యం జరిగినా అది అంతకన్నా క్షమించరాని ఘోరం.

ప్రధాని సహాయనిధికి రు.3 వేలు అందజేత

హైదరాబాద్, డిసెంబరు 27

సెంట్రల్ ఆర్డ్నెన్స్ అండ్ ఇండియా నాన్ కోఆపరేటివ్ సొసైటీ కర్మాగారాలు ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకొని ప్రధాని సహాయనిధికి రు. 3,500 అందచేశారు.

సొసైటీ అధ్యక్షులు శ్రీ ఇ. సురేంద్ర, కార్యదర్శి శ్రీ ఎ. రాఘవేందర్ ఈమొత్తాన్ని చెక్కు రూపంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి అందచేశారు.

పచ్చి జూనలోగా వియత్నాం ఏకీకరణ

బాంకాక్, డిసెంబరు 29

ఉత్తర దక్షిణ వియత్నాంల పునరేకీకరణ వచ్చే జూనులోగా జరుగుతుందని హనోయి రేడియో విన్న వెల్లడించింది.

నాన్ దినపత్రిక వార్తను ఉటంకిస్తూ రేడియో పై విషయం ప్రకటించింది.

రు. 25 కోట్ల వ్యయంతో పాలిస్టర్ నూలు కర్మాగారం

బరోడా, డిసెంబరు 28

బరోడా సమీపాన రు. 25 కోట్ల వ్యయంతో ప్రిఫాబ్రికేటెడ్ లిమిటెడ్ నిర్మించిన పాలిస్టర్ ఫిలమెంట్ నూలు కర్మాగారం 1976 డిసెంబరులో పని చేయడం ప్రారంభిస్తుంది.

పెడో ఫెల్సా కోపరేటివ్ లిమిటెడ్ పేరిటగా డైరెక్టర్ శ్రీ జి. ఎం. షా యీ విషయాన్ని ఎగుమతిదారులకి తెలుపుతూ కేంద్రప్రభుత్వం నేత సహకార సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించబడుతున్న యీ కర్మాగారానికి 60-40 నిష్పత్తిలో పెట్టుబడి పెట్టగలిగిందని ఈ కర్మాగారంలో సంవత్సరానికి 3,500 టన్నులు పాలిస్టర్ ఫిలమెంటు నూలు ఉత్పత్తి అవుతుందని అన్నారు.

పశ్చిమజర్మనీ, మెక్సికోలోని సంస్థల సాంకేతిక సహకారంతో యీ కర్మాగారం నిర్మింపబడుతుందని అయన తెలిపారు.

ఈ నెల 26 న కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాజమండ్రిలో జరిగిన దీపోత్సవం దృశ్యం: అనంతరం సభలో ప్రసంగిస్తున్న జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ. డా॥ దిలీకాని రామానాయుగారిని పుష్పమాలాలంకృతులను చేస్తున్న శ్రీ ప్రకాశ్ చౌదరి, వేదికపై సభాధ్యక్షులు శ్రీ కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు.

నెల్లూరు, అనంతపురం, నాగర్‌కర్నూల్‌లలో కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవ ప్రదర్శనలు, సభలు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, డిసెంబరు 29

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల అమృత రోజు డిసెంబరు 26 వ తేదీన నెల్లూరులో అరుణ పతాకాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. ఊరేగింపుకు కామ్రేడ్స్ పి. రామకోటయ్య, గునుపాటి రామచంద్రయ్య, వి. వి. వలం తదితరులు నాయకత్వం వహించారు. ఊరేగింపు నెల్లూరు ప్రధాన రోడ్లన్నీ అరుణ పతాకాలతో, స్వర్ణోత్సవ బానర్లతో కన్నుల పండువగా అలంకరించారు. ఊరేగింపు అగ్రభాగాన మహిళా కామ్రేడ్సు వాల్గొన్నారు. రాజేంద్రనగరి, నవాబ్ పేట ప్రాంతాల నుండి తీసుకు వచ్చిన ప్రభలను ఊరేగింపునకు ముందు పెట్టారు. తప్పెట్లు, తాళాలు వారు కూడా పాల్గొన్నారు. ఊరేగింపు ప్రధాన వీధులన్నిటిలోను ఊరేగి, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుగ్రౌండ్స్‌కు చేరిన తర్వాత, అక్కడ బహిరంగసభ జరిగింది.

శ్రీ పి. రామకోటయ్య సభకు అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టుపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్. సుందరరావు (కావలి) అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం అభివృద్ధి. బంగ్లాదేశ్‌లో సి. ఐ. ఎ. కార్యకలాపాలనువివరించారు.

రామకోటయ్య ప్రసంగిస్తూ భారతకమ్యూనిస్టుపార్టీ 50 సంవత్సరాల చరిత్రను, కార్మికవర్గ పుద్యమంలో అది నిర్వహించిన పాత్రను కార్మికవర్గ పోరాటాలలో ప్రాణాలు అర్పించిన మృగపీడుల జీవిత సంగ్రహాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రగతిశీల కాంగ్రెసు వాదులతో కలిసి అందరిలో వేర్పాటు ఉద్యమాన్ని ఏ విధంగా తిప్పికొట్టినదీ, ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించి ఏ విధంగా పోరాడినదీ వివరించారు.

ప్రధాని శ్రీమతి గాంధీ ప్రవేశపెట్టిన 20 అంశాల కార్యక్రమాన్ని త్వరగా సమర్థవంతంగాను అమలు జరిపవలసిన ఆవశ్యకతను వివరించి, అందుకోసం భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులోపల, బయట వున్న ప్రగతిశీల శక్తులు సంయుక్తంగా కృషి చేయవలసిన ఆవశ్యకత కలదని చెప్పారు.

అనంతపురంలో

ఈ నెల 24 వ తేదీన అనంతపురం పట్టణంలో అన్ని రోడ్డులు ఎర్రజెండాలతో అలంకరింపబడినాయి. 25 వ తేదీ వుదయం 9 గంటలకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు వద్ద ఎర్రజెండాను రాష్ట్ర మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు బి. పార్వతమ్మ ఎగురవేశారు. యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్యల జండాలుకూడా ఎగురవేశారు.

మధ్యాహ్నం నాలుగు గంటలకు జిల్లా పార్టీ ఆఫీసునుంచి అనేక వందలమంది విద్యార్థులు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, యువజన, విద్యార్థి, పార్టీ జండాలను చేతబూని పట్టణంలో ముఖ్య వీధులగుండా పూరేగింపు జరిపారు.

సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ బి. రవీంద్రబాబు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. బహిరంగ సభలో శ్రీ శ్రీనివాసులునాయుడు మహిళా సమాఖ్య నాయకురాలు బి. పార్వతమ్మ, కమ్యూనిస్టు సమితి జాతీయ సమితి సభ్యులు శ్రీ వి. కె. అదినారాయణరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ బి. నరసింహన్, ఉపన్యసించారు. బహిరంగ సభకు కొన్ని వేలమంది హాజరైనారు.

ఇంకా ఇల్లూరు, పూలకుంట, నార్పల, ఉరవకొండ గ్రామాలలో స్వర్ణోత్సవాల కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహింపబడ్డాయి.

గుత్తిలో

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా గుత్తి తాలూకాలోని కొండుపల్లి, క్రిష్టిపాడు, అప్పిచెర్ల, తిమ్మాపురం, కొత్తపేట పెద్దవడుగూరు, గుత్తి అనంతపురం, తురకపల్లి, ఉటుకల్లు, చేతావలి, కమ్మకొట్టాల, ధర్మాపురం, గుంతకల్లు పాత్తి, గుత్తి రైల్వే స్టేషన్, గ్రామశాఖల పార్టీ సభ్యులు తమ తమ గ్రామాలనుండి ఊరేగింపుగా వచ్చి గుత్తిలో ఏడువందల మందితో ఊరేగింపు జరిపారు.

సాయంత్రం 6 గంటలకు గుత్తి ట్రావెలర్స్ బంగళావద్ద శ్రీ బి. ఇబ్రహీం అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది.

సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వి. కె. అదినారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ వై. వెంకటప్ప తాలూకా కార్యదర్శి శ్రీ బి. టి. పక్కీరప్ప, శ్రీ వి. కె. అదినారాయణరెడ్డి ఉపన్యసించారు.



ఒంగోలు స్వర్ణోత్సవసభలో ప్రసంగిస్తున్న ప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు, సినీనటులు శ్రీ సి. నాగభూషణం. శ్రీయుతులు గుజ్జుల యల్లమందారెడ్డి (ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు), పెడవలి శ్రీరాములు (జిల్లా సమితి కార్యదర్శి,) సన్మానితులు కరవది వెంకటేశ్వర్లు, వెంపటి రామకోటయ్య ప్రభృతులు.

కార్మికవర్గం పాత్రలేకుండా ప్రజాతంత్రవిప్లవం అసాధ్యం

కాన్పూర్ స్వర్ణోత్సవ సభలో శ్రీ డాంగే

కాన్పూరు, డిసెంబరు 28

కార్మికవర్గం చురుకైన పాత్ర లేకుండా దేశంలో ప్రజాతంత్ర విప్లవం జరుగజాలదని భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే నొక్కి వక్కాణించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా నెడిక్కడి జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. కార్ల్ మార్క్స్ చూపిన పథంలో పురోగమించాలని కార్మికులకు శ్రీ డాంగే ఉద్బోధించారు. నేటి సమాజంలో దుష్టులకు పరిష్కారం చూపడానికి సోషలిజాన్ని నాటించేటి ఆరోక్కటే మార్గమన్నారు.

దేశంలోని మొత్తం ఓక్స్‌టైల్ పరిశ్రమలను జాతీయం చేయాలని శ్రీ డాంగే డిమాండ్ చేశారు.

టూరిస్టుకరణలవంటి ప్రగతిశీల కార్యక్రమాలను కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తుందనీ ప్రజాస్వామ్యతరహా తర్కలను ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు.

నాగర్ కర్నూలులో 2 వేల మందితో ప్రదర్శన

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా నాగర్ కర్నూలులో 2 వేల మందితో ప్రజా ప్రదర్శన జరిగింది.

ఎర్రతోరణాలు, అరుణపతాకాలు, బ్యానర్లతో పట్టణాన్ని అందంగా అలంకరించారు. ప్రదర్శనఅగ్రభాగాన రెడ్‌షర్టులాలు టిడ్డు నడిచారు. ప్రదర్శన ముందుకు సాగి పోతుంటె రోడ్డు కిరువైపులా చేరిన ప్రజలు ఆసక్తితో తిలకించారు.

ప్రదర్శన అనంతరం 3 వేల మందితో జరిగిన సభకు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత శ్రీ కె. లక్ష్మణాచారి అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పారిశ్రామికులు శ్రీయుతులు కె. లక్ష్మణాచారి, సురవరం వెంకట్రామిరెడ్డిలను జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ లింగారెడ్డి తాలువలను, బంగారు పూతతో తయారుచేసిన సుత్తి, కొడవలిగల శాలువాలను ఇచ్చి సత్కరించారు.

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర, టి. బలరాం, డి. కిష్టన్న, కె. గోవిందయ్య, జి. హుచ్చన్నయ్య ప్రసంగించారు.

వరంగల్‌లో

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా వరంగల్ ఎట్టాంలో వివిధ వెంట్రుకలూ, వార్డులలోనూ ఎర్రజెండా తోరణాలతో అందంగా అలంకరించారు.

ప్రదర్శనకు, బహిరంగసభకు అనుమతి లభించనందున ఈనెల 26 న రజ్జవర్కర్స్ యూనియన్ కార్యాలయంలో స్వర్ణోత్సవ సభ జరిగింది.

ఈ సభలో సీనియర్ పార్టీ సభ్యులైన శ్రీయుతులు రామనాథం, యస్. వెంకట్రామయ్య, ఎం. కృష్ణమూర్తి, యస్. రాజనారాయణ, యం. కాళిదాసులను పార్టీ, వివిధ ప్రజాసంఘాల తరఫున సన్మానించారు.

సభలో పార్టీ చరిత్రను, కర్తవ్యాలను శ్రీయుతులు యస్. వెంకట్రామయ్య, ఎం. కృష్ణమూర్తి యస్. రాజనారాయణ, యం. కాళిదాసు వివరించారు. ఈ సభలో వెయ్యి మంది పాల్గొన్నారు.

గిద్దలూరులో ప్రదర్శన బహిరంగసభ

ప్రకాశంజిల్లా గిద్దలూరులో పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 26 న ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం జరిగిన సభలో శ్రీయుతులు పూల సుబ్బయ్య, తుమాటి అప్పలనరసయ్య, టి. బాలారెడ్డి, టి. రామ్మోహన్‌లు ప్రసంగించారు

సభకు శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు.

సైకిల్ ర్యాలీ

గిద్దలూరు తాలూకాలో స్వర్ణోత్సవాల సందర్భంగా 10 మందితో బాడీ సైకిల్ దళం 49 గ్రామాలలో పర్యటించి ప్రజలకు పార్టీ సందేశాన్ని అందించింది.

తాలూకాలోని తురిమెళ్ళ రాచర్ల, రాజుపాలెం, కృష్ణంరెడ్డిపల్లి, మోక్షగుండం, బేస్తవారిపేట గ్రామాలలో స్వర్ణోత్సవ సభలు జరిగాయి

విశాఖపట్నం సెంట్రల్ జైల్లో

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 26 వ తేదీ విశాఖపట్నం సెంట్రల్ జైలు లోని కమ్యూనిస్టుపార్టీకి చెందిన గిడుగు రాజకీయ ఖైదీలు పుష్పం జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కూరంగి చక్రపాణి అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ నిడిగల సగదలు అంతర్జాతీయ గీతం పాడారు.

శ్రీ కూరంగి మొబలింగం భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ చరిత్ర, దాని ప్రాముఖ్యతను గురించి వివరాలన్నీ వివరించారు.

విచ్ఛిన్నకర శక్తులపై పోరాటం కొనసాగింపు

ఎ.ఐ.సి.సి పతాకావిష్కరణ సభలో కాంగ్రెసు వాదులకు శ్రీ బారువా విజ్ఞప్తి

కామరాజ్‌నగర్, డిసెంబరు 29

సోషలిజం స్థానానికి పాదనంగా కాంగ్రెసు పార్టీని రూపొందించేందుకు విచ్ఛిన్న శక్తులను వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించేందుకు శపథం తీసుకోవాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా నేడు కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

"ప్రజాతంత్ర సోషలిజం అనే ఆదర్శం కాంగ్రెసు నాయకత్వానికి ఎంతో ప్రీతిపాత్రమైనది. పార్టీ విధానాలలో సోషలిజం అనే భావనను మొట్ట మొదటి సారిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారు. ఆయన ప్రముఖ రిపబ్లికన్ సోషలిస్టు" అని శ్రీ బారువా అన్నారు.

ఎ. ఐ. సి. సి 75 వ వార్షిక సమావేశం ప్రారంభానికి పూర్వం కాంగ్రెసు పతాకాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ బారువా ప్రసంగించారు.

ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య శ్రీ బారువా పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కేంద్రమంత్రులు, కాంగ్రెసు ముఖ్యమంత్రులు, నాయకులు తదితరులు పతాకావిష్కరణ ఉత్సవంలో పాల్గొన్నారు. పతాకావిష్కరణ సందర్భంగా కాంగ్రెసు సేవాదళ్ వాలంటీర్లు వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

బ్రిటిష్ పాలనాలన నుండి దేశాన్ని విముక్తి చేస్తామని 1929 లో పంజాబ్ గడ్డపైనే కాంగ్రెసు నాయకత్వం శపథం తీసుకున్నదని శ్రీ బారువా గుర్తు చేశారు. ఆ తర్వాత పోరాటాన్ని నడిపి 1947 లో స్వాతంత్ర్యాన్ని సాధించింది దేవికొరకై విలనబడిందో దాని కొరకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పోరాడిందని ఇది రుజువు చేసింది.

ఉత్తేజకరమైన శ్రీమతి గాంధీ నాయకత్వం కొనసాగాలని కాంగ్రెసు వాదులంతా పునరుద్ఘాటించాలి.

మన దేశ స్వాతంత్ర్యానికే ఇటీవల ముప్పు తెచ్చిన విచ్ఛిన్నకర శక్తులను వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెసు వాదులంతా శపథం తీసుకోవాలని శ్రీ బారువా విజ్ఞప్తి చేశారు.

జాతీయ నాయకుల మృతికి సంతాపం

కామరాజ్‌నగర్, డిసెంబరు 29

సర్వేపల్లి రాధాకృష్ణన్, కె. కామరాజ్, వి. కె. కృష్ణమీనన్, శ్రీమతి లీలిసేన్‌గుప్తా బసంతదేవి, ఎర్. యస్. మిశ్రా ప్రభృతుల మృతివల్ల కాంగ్రెసు 75 వ వార్షిక సమావేశం విషయ నిర్ణాయక కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ తీర్మానించింది.

దేశ భద్రతాన్ని తీర్చిదిద్దడానికి వారు చేసిన కృషిని తీర్మానంలో ప్రశంసించారు.

1972 విధాన్‌నగర్ సమావేశం అనంతరం మరణించిన 118 మంది ప్రముఖ కాంగ్రెసు సభ్యులకు సంతాపం ప్రకటిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించారు

శ్రీమతి పూరబిముఖర్జీ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు

తీర్మానంలో డి. పి. ధార్, బరకతుల్లా ఖాన్, సుచేతా కృపలానీ, మృదులా సారాభాయ్ వద్దుజానాయుడు శంకర్‌రావ్‌దేవ్, కంసూభాయ్‌దేశాయ్, సేన్ గోవిందదాస్, జగర్‌బాదరి ప్రభృతుల స్మృతికి సంతాపం ప్రకటించారు.

ప్రతినిధులు లేచి నిలబడి రెండు నిముషాలపాటు మౌనం పాటించారు.

పంజాబ్, పశ్చిమ బెంగాల్ మంత్రి వర్గాల సుస్థిరత

సిద్ధార్థ శంకర్ రే వివరణ

చండీగఢ్, డిసెంబరు 28

పశ్చిమ బెంగాల్‌లో సుస్థిర మంత్రివర్గం వున్నప్పుడు, పంజాబులో కూడా సుస్థిర మంత్రివర్గం వుండుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే నొక్కి చెప్పారు.

పంజాబు, పశ్చిమ బెంగాల్‌లమధ్య అనేక సమానాంశాలుకలవనీ, పంజాబులో మంత్రివర్గం పడిపోయినప్పుడు, పశ్చిమ బెంగాల్‌లో కూడా మంత్రివర్గం పడిపోవడం జరుగుతుందనీ, అలాగే జరిగిందనీ, అయన చెప్పారు. 1960వ దశకంలో పక్క సంఘటన ప్రభుత్వాలు పడిపోయిన ఘటనలను ప్రస్తావించి, అయిన పై విషయం తెలిపారు.

బెంగాల్‌ను చీల్చడానికి ప్రయత్నించినప్పుడు, ఎంతటి సింహం లాంటివారైనా ప్రజలమధ్య వ్యతిరేకత తెలిపారని అయిన అఖిల భారత న్యాయవాదుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు అదేవిధంగా జలియన్ వాలాబాగ్ హత్యలను రవీంద్రనాథ్‌ఠాగూర్ ప్రజాభిప్రాయం ఉండిందనీ కూడాఆయన చెప్పారు

జపాన్ చెర కొమగాట మారుపైపున్న పడవలు చేస్తులు (ప్రయాణీకులు) తమ స్థావరంగా కలకత్తా రేవునే ఎంపిక చేసుకున్నారనీ, అక్కడి జాతీయవాదులపట్ల వారికి విశ్వాసం వుండటంవల్లనే వారు ఆ రేవును ఎంపిక చేసుకున్నారనీ అయన చెప్పారు.

కావలి కళాశాల విద్యార్థుల హాస్టల్‌కు లక్ష రూపాయలు

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రకటన

నెల్లూరు, డిసెంబర్ 29

కావలిలోని జవహర్ జాతీయ కళాశాల విద్యార్థులహాస్టల్ భవనానికి లక్షరూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

ఈ విషయాన్ని గురువారంనాడు కావలి జవహరి కళాశాలలో జరిగిన కాలేజీ కమ్యూనిటీ అనే అంశంపై సెమినార్‌ను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి తెలియజేశారు.

యస్. యస్. యస్. విద్యార్థులు, హాస్టల్ విద్యార్థులు ముందుకువచ్చి నిరక్షరాస్యతా నిర్మూలన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఈ నిరక్షరాస్యత అనేది పెద్ద సమస్య అని, దీనిని నిర్మూలించటానికి విద్యార్థులు ముందుకు రావాలన్నారు. నెల్లూరు జిల్లా సోషల్ వర్కర్ శ్రీ వెన్నలకంటి రాఘవయ్య జాతి పౌరుల్యానికి అమూల్యమైన సేవ చేశారని తెలిపారు.

ఈ ఉత్సవానికి జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు అధ్యక్షత వహించారు. గ్రామాలలో పంచేసు పథకాలు త్వరగా అమలు జరగటానికి విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమం క్రింద నర్వేచేయాలని సలహా నిస్తూ విద్యార్థులు కాలనీ నిర్మాణ పథకాలలో పాల్గొనాలని కోరారు. (వి. వి.)

రాజ్యాంగ సవరణలపై సంప్రదింపులు

కృష్ణయ్యర్ సూచన

మద్రాసు, డిసెంబరు 29

రాజ్యాంగంలో సవరణలు తెచ్చేటప్పుడు యమై జాతీయ స్థాయిలో సంప్రదింపులు ప్రారంభించాలని సుప్రీంకోర్టు జడ్జి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నిన్న యిక్కడ మాట్లాడారు.

ఇక్కడి ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫీసువద్ద చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆయన పై విధంగా సూచించారు.

శ్రీమతి తలశిల వెంకాయమ్మ మృతి

పెద్దిపాడు, డిసెంబరు 29

శ్రీమతి తలశిల వెంకాయమ్మ నేటి ఉదయం స్వగ్రామం పెద్దిపాడులో మరణించారు. ఈమె ప్రస్తుతం ఢిల్లీ వ్యవసాయశాఖలో టి.వి. సెటిలైట్ స్పెషల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న తలశిల రామచంద్రరావుగారి మాతృమూర్తి. ఈమె జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమానికి అండదండలు అందజేశారు. విజయవాడలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ 10 వ వార్షికసభ సందర్భంగా రు 1,116 అందచేశారు.

ఈమె మరణానికి గన్నవరం తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రగాఢ సంతాపం ప్రకటించింది.

ఈ నెల 30 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు పెద్దిపాడులో భౌతిక కాయానికి అంత్యక్రియలు జరుగుతాయి

ఆదిలాబాద్ జిల్లా బీడీ ఆకు కార్మికుల వేతనాల పెంపు

హైదరాబాదు, డిసెంబరు 29

ఆదిలాబాద్ జిల్లా అదివుడలో బీడీఆకులు కోసే కార్మికుల వేతనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచింది.

ప్రస్తుతం పెంచిన వేతనాల ప్రకారం బండికీకు 6 నయాపైసలు ఇవ్వబడుతుంది ఇదివరకు నాలుగు పైసలుమాత్రమే బండికీకి యిచ్చేవారు

యువజన సంస్థలకు చెల్లించే విరాళాలపై ఆదాయపు పన్ను మినహాయింపు

హైదరాబాద్ డిసెంబరు 29

యువజన సంస్థలకు ప్రజలు చెల్లించే విరాళాలపై ఆదాయపు పన్నును మినహాయించాడు

ఇది 1976 మార్చి 31 వ తేదీ వరకు అమలులో వుంటుంది

మిస్ అల్లాడి మల్లిఖార్జున యువజన సంస్థకు 100 రూపాయలను విరాళంగా ఇచ్చారు

సాంఘికసేవ (కరువుక్షణా యీ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు.

క్రీడారంగం

కృష్ణాజిల్లా పటిల ఛాంపియన్లుగా సుకుమార్, సురయజబ్బార్

విజయవాడ డిసెంబరు 28

కృష్ణాజిల్లా పటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర మాజీ ఛాంపియన్ (ఎస్టిమేటెడ్) రాష్ట్ర ఛాంపియన్ శ్రీ రంజన్‌రాయ్‌ను 14-17, 15-7, 15-13 స్కోర్లతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను సాధించారు. శ్రీ రంజన్‌రాయ్ రెండు నెలల క్రితమే ఒంగోలులో జరిగిన రాష్ట్ర పటిల్ బాడ్మింటన్ పోటీలలో రవి సుకుమార్‌ను ఓడించి రాష్ట్ర ఛాంపియన్ షిప్పును సాధించారు.

మహిళల సింగిల్స్‌లో సురయజబ్బార్ జి. స్నేహలతను 11-1, 11-4 స్కోర్లతో ఓడించి ఛాంపియన్ షిప్పును సాధించారు

మహిళల డబుల్స్‌లో సురయజబ్బార్ కె. రాజేశ్వరితో కలసి కె. ప్రభ, ఎ. పోతనలను 15-4, 15-6 స్కోర్లతో ఓడించారు.

రాష్ట్ర పటిల్ జూనియర్ ఛాంపియన్ జి. స్నేహలతకు 15, 18 సంవత్సరాల మధ్య వయస్సు బాలికల సెక్షన్ నాలుగో టైటిల్‌ను గెలుచుకొంటుంది

సింగిల్స్‌లో స్నేహలత కె. సంధ్యను 11-3, 11-4 స్కోర్లతో, డబుల్స్‌లో కె. స్వాతితో కలసి కె. సంధ్య కె. ఉషలను 15-3, 15-5 స్కోర్లతో ఓడించారు.

ఉత్తర మండలం జట్టుచే 8 వికెట్లకు 275 పరుగులు

మద్రాసు, డిసెంబరు 28

దక్షిణ మండలం-ఉత్తర మండలం జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీలో రెండవరోజు నేడు ఆట ముగిసే సమయానికి ఉత్తర మండలం జట్టు 8 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. అంతకుముందు దక్షిణ మండలం జట్టు 190 పరుగులకు ఆలౌటైంది

దక్షిణ మండలం జట్టులోని ఎ. జే. ఏ. జాకోబ్ 166 పరుగులు చేశాడు. ఆ తరువాత ఉత్తర మండలం జట్టులో వి. సురేందర్ అమర్‌నాథ్ 117 పరుగులు చేసి అజేయంగా వున్నాడు.

ఉత్తర మండలం జట్టులో వి. శాంతిందర్ గోయల్ మొత్తం 7 దక్షిణ మండలం వికెట్లను తీసుకున్నాడు.

అతడు ముగిసే సమయానికి అమర్‌నాథ్ 117 పరుగులతోనూ ఆడుతున్నాడు.

వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా ఆధిక్యత

మెల్బోర్న్, డిసెంబరు 28

మెల్బోర్న్‌లో ఆస్ట్రేలియా వెస్టిండీస్ మధ్య జరుగుతున్న మూడవక్రికెట్ పోటీలో మూడవ రోజు నేడు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ మూడు వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది

అంతకు ముందు ఆస్ట్రేలియా జట్టు 483 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్ట్ ఇండీస్ 224 పరుగులకు ఆలౌట్ అయ్యాయి. నేడు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా ఆధిక్యత తమ వంతూ చేసింది

ఆస్ట్రేలియా జట్టులోని గ్యారీ కోజరి వెంటరీ నాడించాడు. కోజర్ ఇప్పటి పోటీలలో ఆడటం ఇదే ఎనిమిదవసారి.

భారత రైల్వేలకు కబడీ ఛాంపియన్ షిప్

అంబేడ్కర్ నగర్ డిసెంబరు 28

జాతీయ కబడీ చాంపియన్ షిప్ పోటీలలో భారత రైల్వే జట్టు ఛాంపియన్ షిప్‌ను సాధించింది

మద్రాసులో హాకీ సెమీఫైనల్ ఛాంపియన్ షిప్

మద్రాసు డిసెంబరు 27

దక్షిణ మండలం-ఉత్తర మండలం జట్ల మధ్య జరుగుతున్న జూనియర్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో మద్రాసు సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. మద్రాసు 3-0 స్కోరుతో ఓడించి తొలి సెమీఫైనల్ ఛాంపియన్ షిప్పును సాధించింది.

సెమీ ఫైనల్స్‌లో బెంగాల్, కేరళ

కోయంబత్తూరు డిసెంబరు 26

సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బెంగాల్, కేరళ జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. గోవా, సర్వీసెస్ జట్ల మధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది

పశ్చిమ గోదావరిజిల్లా ఫుట్‌బాల్ పోటీలు

పశ్చిమ గోదావరిజిల్లా ఫుట్‌బాల్ పోటీలు 1976 జనవరి 1 నుండి పిఠాపురంలో నిర్వహించబడతాయి.

ఫుట్‌బాల్ సీజన్ ప్రారంభోత్సవం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ వారు ఆట శాస్త్రపు బాబు ఆధ్వర్యంలో జరిపారు. ఈ సారి వారు జనవరి 10 నుండి 30 తేదీ వరకు ముగ్గురు ఆటగాళ్ళతో ఆడుతున్నారు.

వేతనస్కేళ్ళ పునర్వ్యవస్థీకరణకు

పి. డబ్ల్యు. డి ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గాల ప్రతిపాదన

విజయవాడ డిసెంబరు 28

పి. డబ్ల్యు. డి., రాష్ట్ర యితర విభాగాలలో పనిచేసే వర్క్‌ఛార్జ్డ్ ఉద్యోగుల వేతనస్కేళ్ళను ఆంధ్రప్రదేశ్ ఎత్తివేసిన 1974 డిసెంబరు 6 వ తేదీన జారీ చేసిన జి. ఓ. నెం. 109 (పి. డబ్ల్యు. డి) లో ప్రవేశపెట్టారని, వాటిని యిప్పుడు అమలు జరపబోతోంది

పై జి. ఓలో పేర్కొనబడిన వేతన స్కేళ్ళు భవిష్యత్తులో రిక్రూట్ చేసుకోబడే ఉద్యోగులకు లాభకరంగా వుంటాయి. ఆ స్కేళ్ళవల్ల ప్రస్తుతం పనిచేసే ఉద్యోగులకు అసలు సవరణలు కలుగుతాయా కొన్ని సందర్భాలలో కొంతమంది యిప్పుడు తీసుకొంటున్న వేతనాలు కూడా తగ్గిపోవచ్చు పోతాయి పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్. బి.) లో యిప్పటికే పున్న వేతనాల మధ్య వ్యత్యాసం మరింత పెరిగిపోతుంది ఉద్యోగులకు వున్న అనుభవం, ఇతర సర్వీసును దృష్టిలో పుంచుకుని ఆ నిబంధనల నుండి అటి ఉద్యోగులకు మినహాయింపు యివ్వాలి ఉద్యోగుల వేతనాల మధ్య వున్న వ్యత్యాసాలను తొలగించాలి

1960 డిసెంబరు 11 వ తేదీన ప్రభుత్వం జారీ చేసిన జి. ఓ. 171 లో వెలువ పంచు సిఫార్సులను ప్రభుత్వం ధృవీకరించి, వాటిని అమలు జరుపుతామని ప్రకటించింది యస్. జి. జి వోల విషయంలో 5 శాతం అదనపు లాభం కల్పించబడింది. కాని వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులకు ఆప్రయోజనం కలగించబడలేదు వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులకు కూడా పై అదనపు అర్హత ప్రయోజనం కలిగించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి ఎంప్లాయీస్ యూనియన్, పి. డబ్ల్యు. డి, ఆర్. అండ్ బి మెకానికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గాలు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఎనికేపాడు కార్మికుల కోర్కెలు పరిష్కరించాలి

జగ్గయ్యపేట పట్టణ టి. యు. సి. డిమాండ్

జగ్గయ్యపేట, డిసెంబరు 26

ఎనికేపాడు ఇంజనీరింగ్ హౌండ్రీ కార్మికుల న్యాయమైన కోర్కెలు అమోదించకుండా, ప్రభుత్వ అధికారుల సలహాను పాటించకుండా మొండివైఖరిని అవలంబించిన మెనేజ్‌మెంట్‌వారి వరంకుశ ధోరణికి జగ్గయ్యపేట పట్టణ ట్రేడ్‌యూనియన్ అధ్యక్షులు శ్రీ మల్లా కృష్ణ కార్యదర్శి శ్రీ టి. వి. ప్రసాదరావు తమ తీవ్రమయిన విరసన తెలియజేస్తూ కార్మికుల న్యాయమైన కోర్కెలను పెటనేపరిష్కరించటానికై ప్రభుత్వం తోడ్పడం చేసుకోవలసిందిగా డిమాండ్ చేశారు.

స్వచ్ఛందంగా వెల్లడించబడిన గుప్తధనం ఇప్పటికే రు. 300 కోట్లు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 26

స్వచ్ఛందంగా ఆదాయాన్ని ఆస్తిని వెల్లడించి పథకం క్రింద వెల్లడించబడిన ఆదాయం, ఆస్తులు సెప్టెంబరు 100 కోట్లు దాటినట్లు అధికారయుతంగా ప్రకటించబడింది.

మరో మూడు రోజులే మిగిలి వుండగా రోజుకో రోజుకీ ఆదాయాలు వెల్లడించే వారి సంఖ్య పెరిగిపోతోంది శుక్రవారం నాటికి 41 కోట్లు ప్రకటించబడితే నిన్న 9 కోట్లు పెరిగింది.

అత్యధికంగా బొంబాయిలో, ఆ తర్వాత కలకత్తా ఢిల్లీ, మద్రాసులో అధిక మొత్తాలు వెల్లడించబడ్డాయి

ఈ రోజు గాయత్రీ మంత్రం అదాయపు పన్ను కార్యాలయాన్ని సందర్శించిన ఒక వ్యాపారి బంగారు కడ్డీలు కలిగివున్న పార్సిల్ 20 కిలోలకి కైగా కస్టమ్స్‌కి అప్పగించి అధికారులు సమక్షంలో పుచ్చుకున్నారు.

కైకలూరు సమితి బడ్జెట్ ఆమోదం

కైకలూరు, డిసెంబరు 27

ఇటీవల కైకలూరు పంచాయతీ సమితి సమావేశం సర్వసభ్య సమావేశం సమితి ఆఫీసులో జరిగింది

సమావేశంలో సమితి వి. డి. ఓ శ్రీ యం. వి. అప్పారావు ప్రతిపాదించిన 1975-76 సంవత్సరపు సవరణల బడ్జెట్‌ను 1976-77 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను సభ్యులు ఆమోదించారు.

గత 17 సంవత్సరాలనుండి పరిపాలన సమితి అధ్యక్షులుగా ఎన్నికపబడుతున్న శ్రీ సంబాబాబు పింగళి సరసింహారావు కైలాస్ట్ చిత్రపట్ట సమితి కార్యాలయంలో, సీనియర్ న్యాయవాదులతో కార్యాలయంలో, ప్రధాన రోడ్డుపక్కన తీర్మానించారు

యూనియన్ బ్యాంక్ ఫీల్డు ఆఫీసర్ అభినందన సభ

చిలకలూరిపేట, డిసెంబరు 22

చిలకలూరిపేట కేంద్రంగా పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్ ఫీల్డు ఆఫీసర్ శ్రీ కె. వి. కె యస్. ప్రభాకరరావు అభినందన సభ యిటీవలఏర్పాటు చేయబడింది.

ఈ సభకు శ్రీ వి. సత్యనారాయణ యం. యల్ ఏ. అధ్యక్షత వహించారు

సభలో శ్రీయుతులు యస్. సాంబయ్య, బంగారుబాబు ఎస్. జి కె మూర్తి నారాయణరావు డాక్టర్ రామారావు తదితరులు ఉపన్యసించారు.

అనంతరం శ్రీ ప్రభాకరరావు తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

శ్రీ వి. వెంకయ్య వందన సమర్పణతో అభినందన సభ ముగిసింది.

భారత విముక్తి పోరాట చరిత్ర అధ్యాయాల్ని

రక్తాక్షరాలతో లిఖించిన 'కామగాటమరు'

కొత్తతరానికి వింతగా, పాత తరానికి ఎదురుదెబ్బగా కనిపించే ఈ పేరు భారత జాతీయ విముక్తి పోరాటంలో రాజకీయ అధ్యాయాలను రక్తక్షరాలతో లిఖించింది

అంతులేని త్యాగాలకూ, దేశభక్తి సాహసాలకూ ప్రతీకలైన మాదు పేరుయింది కామగాటమారు ఇది ఒక జపాన్ నౌకపేరు. ఇందులోనికి 300 మంది భారతీయులు బ్రిటిష్ కొలంబియాకు వెళ్ళేందుకు ప్రవేశపెట్టబడింది 1914 లో ఏప్రిల్ హాంగ్‌కాంగ్ వద్ద దగ్గబడిపోయాయి మొదట వీరివ్యవహారం రాజకీయాలు తెలియని అమాయకులు బ్రిటిష్ సైన్యంలో పనిచేసినవారు పాశ్చాత్య వాదులు "విస్పష్టక న్యాయం"పై వీరికి భ్రమలు కూడా ఉన్నాయి.

తమకు ఉపాధి కల్పించాలని 300 మంది భారతీయులు ఎంత మొరపెట్టుకున్నప్పటికీ బ్రిటిష్ రాజు జార్జిగారి సొంత కెనడా, భారత్ ప్రభుత్వాలుగానీ ఏ మాత్రం పట్టించుకోలేదు బ్రిటిష్ సామ్రాజ్యంలోఎక్కడికయినా వెళ్ళే హక్కు తెల్లవారికి ఎంత ఉందో నల్లవారికీ అంతే ఉందని వలసవాదులు చెప్పే బూటకపు సూటల బండారం ఇయుల పిడిడం నౌకలోని జాతీ రాజకీయ చైతన్యం కలగడానికి ఇదే కారణమయింది

జపాన్ నుండి ఒక నౌకను తెప్పించుకోవాలన్న ఆలోచన గుదిదత్ సింగ్‌కు వచ్చింది తీరానౌక బ్రిటిష్ కొలంబియాలోని వాంకోవర్ తీరానికి వెళ్ళిన తర్వాత రేవులో భారతీయులను కిందకు వారాలవారు అతి హీనంగా చూసి అవమానించారు. కామగాట మరు పేరిట పిలవబడింది నౌక మొత్తం మధ్యంలో ఉండగానే మొదటి ప్రపంచ యుద్ధం మొదలయింది. "ఫర్ శ్రీ అకల్-అల్లాహో అక్బర్ - వందే మాతరం" నినాదాలు రావి ఉన్న పతాకం నౌకపై ఎగురుతోంది

తెల్లవారితో నల్లవారు పుట్టలు ఘట్టాలు నాసుకు తిరిగితే సామాజిక, రాజకీయ సమానత్వ భావాలొస్తాయనే భయంతోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కొలంబియాలోకి భారతీయులను రానివ్వలేదు

గదర్ వీరులనూ కామగాటమరు ప్రయాణీకులనూ కాలరాయాలని నాటి పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైఖేల్ డయ్యర్ పూనుకొన్నాడు.

నౌక కలకత్తా చేరింది బట్టబజ్జ వద్ద దాన్ని ఆగవిట్టారు కాని అందులోని వారిని దిగనివ్వలేదు. స్వేచ్ఛాకాముకులైన కొందరు యువకులు రివాల్వర్లతో బ్రిటిష్ కిరాయి మూకలపై భయానకమైన పోరాటంలోకి దిగి ఓటిష్ సేనలు తీవ్రగాయాలతో మరణించారు నౌకలోని అమాయకులు బట్టబజ్జ రేవులో కాల్చివేయబడ్డారు

అనాడు కాంగ్రెస్ పార్టీ ఎంత పిరికితనంగా ప్రవర్తించిందో తేలహత్యాకాండను ఖండించనైనా నిరసించలేక పోయింది బట్టబజ్జ ఘాతుకాల బారినిపడి చనిపోతున్న అభ్యర్థులకు కనీసం సిస్టు పార్టీలో చేరడమో సానుభూతి ఎరుపు కావడమో జరిగింది

ఈ పోరాటంలో రక్తసిక్తమైన హస్తాలను కడిగేసుకునేందుకు బ్రిటిష్‌వారొప్పుడు కేసు విచారణ జరిపారు కానీ సామ్రాజ్యవాదుల బులెట్ పై కాచికాచి భారతజాతి ఎన్నటికీ మరవలేదు

మాతృభూమి కోసం ఎత్తవలసిన ద్రాల్లో పోరాడి. బ్రిటిష్ కసాయిమూకల చేతిలో బలినగుర్ దిత్ సింగ్ అయిన కామ్రేడ్స్‌కు తోహ్ల్లర్పిస్తూ వారి త్యాగమైన నౌక పేరును ఎ.ఐ.సి.సి సభల ప్రాంగణానికి పెట్టారు.

దేశభక్తియుత, ప్రగతిశీల శక్తులు పైచేయిసాధించిన 1975

దేశంలో ఫాసిస్టు, అభివృద్ధి నిరోధక శక్తులకు, దేశభక్తియుత, ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులకు తీవ్ర పోరాటంతో 1975 ఆరంభమైంది జనవరి 2 న కేంద్రరైల్వే మంత్రి శ్రీ లలిత్‌నారాయణ్ మిశ్రా హత్య ఫాసిస్టు శక్తుల దాడికి పరాకాష్ఠ

మూడురోజుల్లో ముగియ వున్న 1975 సంవత్సరాన్ని క్లుప్తంగా సమీక్షిస్తే ఇలా వుంది :

22సంవత్సరాల తర్వాత షేక్ అబ్దుల్లా కాశ్మీర్‌లో తిరిగిముఖ్యమంత్రిగాఅధికారంలోకి వస్తాడు. భారత్‌లో కాశ్మీర్ విలీనం సమస్యను రాజకీయంగా వచ్చిన పాకిస్తాన్ నోరు మూత పడింది.

ఇది భారత రిపబ్లిక్ రజతోత్సవాల సంవత్సరం. భారత్ భవిష్యత్ గమనానికి కూడా ఇది కీలక సంవత్సరం.

ఈ సంవత్సరారంభంలో సి క్కిం భారత్‌లో 22 వ రాష్ట్రంగా ఏర్పడుతుంది.

జూన్ 12 న అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల్ చెల్లదని కొట్టివేశారు ఆ రోజు గుజరాత్ మధ్యంతర ఎన్నికల ఫలితాలు ప్రకటించబడ్డాయి మితవాదికూటమి-జనతాప్రభుత్వం గెలుపొంది అధికారంలోకి వచ్చింది

ఈ విజయంతో ఉత్సాహాన్ని పుంజుకున్న అభివృద్ధి నిరోధక శక్తులు పార్లమెంటరీ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని కాలరాచివేసేందుకు కుట్రలు పన్నాయి. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించి వారి కుట్రను భగ్నం చేశారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించి గ్రామీణ పేదలు మధ్య తరగతి ప్రజలకు వెసులుబాటు కల్గించేచర్యలు తీసుకున్నారు.

అయితే ఈకార్యక్రమం వివిధ రాష్ట్రాల్లో భిన్నరీతుల్లో నెమ్మదిగా అమలుజరుగుతోంది.

ఈలోపు అలహాబాద్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు రద్దుచేసింది

ఈ సంవత్సరం లోనే మహారాష్ట్ర బీహార్, హరియానా, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్‌ల ముఖ్యమంత్రులు మారారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రపతిపాలనక్రింద వుంది.

ఇది అంతర్జాతీయ మహిళా సంవత్సరం. పురుషులతో సమానంగా వేతనాలు చెల్లించేందుకు కేంద్రం చట్టాన్ని తెచ్చింది

రాజకీయంగాలో యీ సంవత్సరం ప్రధానమైంది ప్రగతిశీల శక్తులకు, అభివృద్ధినిరోధక శక్తులకు మధ్య జరిగిన పోరాటం. ఈ పోరాటంలో స్థూలంగా కాంగ్రెస్, భారత కమ్యూనిస్టుపార్టీ ఒక ఎఫ్రక్షన్, సిండికేట్, జనసంఘ్, బి ఎల్ డి తదితర పార్టీలు, గ్రూపులు మరో ఎఫ్రక్షన్ బలిదాయి

వామ పక్ష పార్టీ నమదెప్పుకుని మార్క్సిస్టు పార్టీ అభివృద్ధి నిరోధకుల కొమ్ముకాచింది ఫాసిస్టు శక్తుల ప్రమాదం గుర్తించి కాంగ్రెస్ పెల్కొలిపింది కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ నాయకత్వం వివిధ స్థాయిల్లో తరతమ భేదాలతో కమ్యూనిస్టు పార్టీతో ఐక్య కార్యాచరణకు సిద్ధమైంది.

కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధక శక్తులు ఈ ఐక్యతకు సహకారం నిరాకరణ చేయడం మొదలు విద్రోహం చేసే వరకూ పాటు ఎగ్జామ్. దేశభక్తియుత, ప్రగతిశీల ప్రజాతంత్రశక్తుల ఐక్యతకు పరాకాష్ఠ ఇటీవల పార్లమెంటులోజరిగిన ప్రధాన ఫాసిస్టు వ్యతిరేక మహాసభ అభివృద్ధినిరోధకశక్తులు జాతీయంగా అణిగిమణిగి వున్నా, దెబ్బతీయడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాయని అర్థాంతరీతం నుండి అశక్తులు ఎంచి పెడుతున్న కుట్రలాలే చెబుతున్నాయి

భారత-సోవియట్ మైత్రి

భారత - సోవియట్ మైత్రి వృద్ధి అవుతున్నది ఇది దేశాల మధ్య వాణిజ్యం పెరుగు కావడం తోపాటు ఉత్పత్తి సహకార ఈ సంవత్సరంలో ఆరు అయింది

పొండతో పూపాలు మారింది ఉభయ ప్రభుత్వాలు కీలకమైన రంగాలలో సహకారం పెంచుకోవడానికి ఇదే కారణమయింది

ఆసియా నుండి ఒక నౌకను తెప్పించుకోవాలన్న ఆలోచన గుదిదత్ సింగ్‌కు వచ్చింది తీరానౌక బ్రిటిష్ కొలంబియాలోని వాంకోవర్ తీరానికి వెళ్ళిన తర్వాత రేవులో భారతీయులను కిందకు వారాలవారు అతి హీనంగా చూసి అవమానించారు. కామగాట మరు పేరిట పిలవబడింది నౌక మొత్తం మధ్యంలో ఉండగానే మొదటి ప్రపంచ యుద్ధం మొదలయింది. "ఫర్ శ్రీ అకల్-అల్లాహో అక్బర్ - వందే మాతరం" నినాదాలు రావి ఉన్న పతాకం నౌకపై ఎగురుతోంది

తెల్లవారితో నల్లవారు పుట్టలు ఘట్టాలు నాసుకు తిరిగితే సామాజిక, రాజకీయ సమానత్వ భావాలొస్తాయనే భయంతోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కొలంబియాలోకి భారతీయులను రానివ్వలేదు

గదర్ వీరులనూ కామగాటమరు ప్రయాణీకులనూ కాలరాయాలని నాటి పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైఖేల్ డయ్యర్ పూనుకొన్నాడు.

నౌక కలకత్తా చేరింది బట్టబజ్జ వద్ద దాన్ని ఆగవిట్టారు కాని అందులోని వారిని దిగనివ్వలేదు. స్వేచ్ఛాకాముకులైన కొందరు యువకులు రివాల్వర్లతో బ్రిటిష్ కిరాయి మూకలపై భయానకమైన పోరాటంలోకి దిగి ఓటిష్ సేనలు తీవ్రగాయాలతో మరణించారు నౌకలోని అమాయకులు బట్టబజ్జ రేవులో కాల్చివేయబడ్డారు

అనాడు కాంగ్రెస్ పార్టీ ఎంత పిరికితనంగా ప్రవర్తించిందో తేలహత్యాకాండను ఖండించనైనా నిరసించలేక పోయింది బట్టబజ్జ ఘాతుకాల బారినిపడి చనిపోతున్న అభ్యర్థులకు కనీసం సిస్టు పార్టీలో చేరడమో సానుభూతి ఎరుపు కావడమో జరిగింది

ఈ పోరాటంలో రక్తసిక్తమైన హస్తాలను కడిగేసుకునేందుకు బ్రిటిష్‌వారొప్పుడు కేసు విచారణ జరిపారు కానీ సామ్రాజ్యవాదుల బులెట్ పై కాచికాచి భారతజాతి ఎన్నటికీ మరవలేదు

మాతృభూమి కోసం ఎత్తవలసిన ద్రాల్లో పోరాడి. బ్రిటిష్ కసాయిమూకల చేతిలో బలినగుర్ దిత్ సింగ్ అయిన కామ్రేడ్స్‌కు తోహ్ల్లర్పిస్తూ వారి త్యాగమైన నౌక పేరును ఎ.ఐ.సి.సి సభల ప్రాంగణానికి పెట్టారు.

పెంపుడల పేరుతో పెట్టుబడిదార్లకు రాయితీలు కూడా యివ్వబడాయి.

కార్మిక రంగం

ఈ సంవత్సరంలోనే అధిక బోనసు కడుపుభత్యం కొరకు కలకత్తా జనసార పరిశ్రమను కార్మికులు రెండున్నర లక్షల మంది సమ్మె చేసి విజయం సాధించారు. బొంబాయి కోయంబత్తూరు తొలి కార్మికుల సమ్మెలు కూడా విజయవంతమైనాయి.

కనీస బోనసును 8.33 శాతం నుండి 4 శాతానికి, అదీ లాభాలొస్తేనే ఇవ్వాలని ప్రభుత్వం తిరోగమన తర్క తీసుకుంది. ఎ ఐ టి యు సి, ఐ యన్. టి. యు. సి. హెచ్ ఎం.ఎస్ లు దీన్ని వ్యతిరేకించాయి.

క్రీడా రంగం

కౌలాలంపూర్ పోటీలో ప్రపంచ హాకీ జపానుతిని గెలుపొంది హాకీలో తన అగ్రస్థానాన్ని భారత్ తిరిగి సంపాదించుకుంది.

క్రికెట్ ప్రపంచ కప్ పోటీలో పోరంగా ఓటమి పొందింది.

15 సంవత్సరాలపాటు భారత క్రీడా మండలి అధ్యక్షునిగావున్న శ్రీ శశీంద్ర సింగ్ తన సంవత్సరం తప్పుకున్నాడు. శ్రీ వి పి మిశ్రా ఏకగ్రీవంగా అధ్యక్షునికి ఎన్నికైనాడు. దీనితో ఈ సంస్థపై పాటియాలా కుటుంబ 47 సంవత్సరాల పెత్తనం అంతమైంది.

వెస్టిండీస్‌పై ఇక్కడ జరిగిన క్రికెట్ టెస్టు పోటీల్లో 3-2 తేడాతో భారత జట్టు ఓటమి పొందింది

భారత హాకీ ఫెడరేషన్ అధ్యక్షునిగా శ్రీ ఎం. ఎ. ఎం. రామస్వామిని భారత క్రీడా మండలి గుర్తించడంతో హాకీ ఫెడరేషన్ వివాదం అంతమైంది

తిరుపతిలో మహిళల పాలిటెక్నిక్కు ప్రారంభోత్సవం

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, డిసెంబరు 28

స్థానిక ఎస్. పి. డబ్ల్యు. కాలేజి ఆవరణలో మహిళల పాలిటెక్నిక్‌కు మంత్రి శ్రీ పాలి సూర్యనారాయణరాజు పేడిక్కడి ప్రారంభోత్సవం చేశారు.

జనవరి నెలాఖరులోపల ఈ కళాశాలలో విద్యార్థినులను చేర్చుకొంటారు. స్వయం ఉపాధి కోర్సులను ప్రారంభిస్తారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామిరెడ్డి ఇరవార్తా ప్రిన్సిపాలుగా వ్యవహరిస్తారు

ఎస్. వి. విశ్వవిద్యాలయ కాలేజి ఆవరణలో ఈ కళాశాలకు ప్రత్యేకంగా షెడ్డు నిర్మించారు. కళాశాల నిర్వహణ ఖర్చును ప్రభుత్వం దేవస్థానం భరిస్తాయి.

ఈ సందర్భంగా జరిగిన సభకు తిరుపతి దేవస్థానం ఛైర్మన్ శ్రీ పి.అన్నారావు అధ్యక్షత వహించారు.

శ్రీ అన్నారావు ప్రసంగిస్తూ ప్రభుత్వం తిరుపతిలో పెంచలి పర్యటనాపు, స్టేడియం, లైబ్రరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఇందుకుఅయ్యే వ్యయంలో దేవస్థానం భాగం ఎంచుకుంటుందని అన్నారు.

తిరుపతిలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ కమ్యూనికేషన్స్ పరిశ్రమల పాలిటెక్నిక్‌లో ప్రారంభించవలసిన ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అయన తెల్పారు.

రాయలసీమ రైతులకు ఉపయోగపడేందుకుగాను వ్యవసాయానికి సంబంధించిన పాలిటెక్నిక్ అవసరమని అయన అన్నారు

మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు ప్రసంగిస్తూ ఉపయోగకరమయిన విద్యా సంస్థలను ప్రారంభిస్తున్న టి టి దేవస్థానంను అభినందించారు.

విద్యోద్యోగాలైన రాజకీయ శక్తులు అందరూ పేర్పాటు ఉద్యమాన్ని ప్రోత్సహించాలని, అందువల్ల రాష్ట్రానికి వచ్చిన అపఖ్యాతి తుడిచివేయలేనిదని అన్నారు. కుల వ్రాతి పదికపై ఉద్యోగాల్లోకి రిక్రూటి చేయడాన్ని మంత్రి ఖండించారు.

ప్రధాని సూచనకు అన్నా డి. ఎం. కె. హర్షం

మద్రాసు, డిసెంబరు 28

రాజ్యాంగంలో మార్పులు తెచ్చేటికి ప్రజలకిచ్చిన అవసరమని ప్రధాని చేసిన సూచనకు అన్నా డి. యం. కె. హర్షం వెలిబుచ్చింది

ప్రజాస్వామికపద్ధతి ద్వారా రాజ్యాంగంలో మార్పులు తేవాలని ప్రధాని చేసిన సూచనను ప్రజాభిప్రాయ సేకరణ ప్రతిపాదనగా ఇక్కడి జరుగుతున్న అన్నా డి యం. కె జనరల్ కౌన్సిల్ తీర్మానంలో పేర్కొన్నది

అయితే జరుపబోయే ప్రజాభిప్రాయ సేకరణకు ఇతర రాజకీయ పార్టీలను సంప్రదించాలని ఆ తీర్మానంలో కోరడమైంది.

తీర్మానాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం జి రామచంద్రన్ ప్రతిపాదిస్తూ ఇతర రాజకీయ పార్టీలతో సంప్రదించడం వలన పెద్దవిషయం తొలగిపోతుందనే అభిప్రాయం తమ పార్టీకున్నదని ఆయనన్నారు

బంగ్లాదేశ్ సర్వ సైన్యాధిపతి పదవి రద్దు

ఢాకా, డిసెంబరు 28

బంగ్లాదేశ్ సైనికప్రభుత్వం మూసంగా ఏర్పాటు చేయబడిన సర్వ సైన్యాధిపతి పదవి రద్దుచేసినట్లు పేడిక్కడి ప్రకటించబడింది

సర్వ సైన్యాధిపతి మేజర్ జనరల్ ఖలీలూర్ రహ్మాన్ బంగ్లాదేశ్ సైన్యం నుండి పదవి విరమణ చేసినట్లుకూడా ప్రకటన తెలిపింది.

పూనాలోని రాష్ట్ర కదలికవల్ల గని ప్రమాదం సంభవం

మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 28

మీరాఖాన్ బొగ్గుగనిలో ప్రమాదం జరగడానికి ప్రత్యేకతలు రెండు పూనాలో ఎలి రాష్ట్ర కదలికలవల్ల సంభవించి వుండవచ్చునని కేంద్ర గనులశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న లోక్సభకు తెలిపారు.

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన శ్రీ యాదవ్ రాత్రి వాట్సు పోయిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రమాదానికి పేలుళ్ళు కారణమని చెప్పటానికి అవకాశంలేదన్నారు.

ఈ ఘటన జరిగిన సమయానికి గనిలో 372 మంది మాత్రమే వున్నారని, అందువల్ల యింతకు మించి ఎక్కువ మంది ప్రమాదానికి గురయ్యే అవకాశంలేదన్నారు గనిలో చిక్కుపడిపోయిన వారిని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ యాదవ్ తెలిపారు.

ప్రేలుడుల వలన గనిలో నీరు నిండే అవకాశంలేదన్నారు. కాలరీ మేనేజర్ ప్రమాదానికి 10నిమిషాలు ముందే ఆ ప్రాంతాన్ని పందర్శించారు. అప్పుడు ప్రమాదం జరిగే సూచనలేమీ కన్పించలేదు

జాతీయకరణ చేసినప్పటి నుండి సురక్షిత చర్యలను తీసుకునేందుకు, వాటిని అధునికీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతున్నదన్నారు.

కేవలం యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదమేగాని నిర్లక్ష్యంవల్ల జరిగిందికాదని ప్రమాదానికి లోనైనవారి కుటుంబాలు భావిస్తున్నాయని శ్రీ యాదవ్ పేర్కొన్నారు.

వదిలివేయ బడిన గనిలో త్రవ్వకాల ఫలితంగా నీరు నిండివుంటుంది. ఆ నీరును చుట్టుప్రక్కల ప్రాంతాలవారు మంచినీటికి ఉపయోగించేవారు. ఇప్పుడీ ప్రమాదం జరిగిన తర్వాత ఆ ప్రాంత ప్రజలకు మంచినీటిని ట్రక్కులలో తీసుకురావలసి వస్తున్నది.

గనిలో నీరును మూడు మార్గాలద్వారా మాత్రమే బయటకు తీయవలసి వున్నదని, అందువల్ల సహాయ చర్యలు సంక్లిష్టమయ్యాయని శ్రీ యాదవ

"గని కార్మికులు బతికే ఆశ లేదు"

దర్యాప్తుకు ఉన్నతాధికార కమిటీని నియమిస్తున్నట్లు శ్రీ చంద్రజిత్‌యాదవ్ వెల్లడి

కలకత్తా, డిసెంబర్ 28

చిలకపుణంలో ఏదో అద్భుతం జరిగితే తప్ప లోపలున్న 372 మంది కార్మికులు బతికే ఆశ లేదని కేంద్ర ఉక్కు గనులమంత్రి చంద్రజిత్‌యాదవ్ నెడిక్కడ చెప్పారు.

బీహార్‌లోని ధన్‌బాద్ వద్ద ఈ గనిలో మంటలేసిన మధ్య చిక్కుకున్న వారిలో ముగ్గురు ఇంజనీర్లు 17 రోజు సూపర్‌వైజరు కూడా ఉన్నారు. "ఇంత ఘోరమైన గని ప్రమాదం దేశ చరిత్రలోనే లేదని" యాదవ్ అన్నారు.

ఈ రోజు మధ్యాహ్నం రెండు పంపులతో గని లోని నీరు తోడుతున్నారు. ఇప్పటికి 7 పంపులు వచ్చాయి మరో 7 శక్తివంతమైన పంపులను విమానం ద్వారా తీసుకురాగలరని బీహార్ కార్మిక మంత్రి శ్రీమతి రామ్‌సుభగాసింగ్ చెప్పారు. ఈ రాత్రికిగానీ, రేపు ఉదయంగానీ పెద్దపెట్టున నీరు తోడడం ప్రారంభం కావచ్చునట.

గని 390 మీటర్ల లోతు ఉంది పేలుడు వల్ల చిక్కుకొచ్చిన నీరు 330 మీటర్ల ఎత్తుకు చేరింది. ఈ నీరు మొత్తం తోడాలంటే కనీసం వచ్చే రోజులయినా ఎక్కువ.

రు. 1000 నష్టపరిహారం

గని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రు 1000 చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రకటించారు. మృతుల పిల్లలకు పింపులకు ఉచిత విద్య కల్పిస్తామన్నారు

ప్రమాదం జరిగిన ప్రాంతంలో వెయ్యి మందికి పైగా సరిహద్దు భద్రతా దళాలు, కేంద్ర రిజర్వు పోలీసులు. జిల్లా పోలీసులు, అగ్నిమాపక దళాలు, గని కార్మికులు చేరి నీరు తోడుతున్నారు

దర్యాప్తుకమిటి

ధన్‌బాద్, డిసెంబరు 28

చాస్నాలా దగ్గర గనిలో జరిగిన ప్రమాదానికి కారణాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం త్వరలో ఉన్నతాధికార సంస్థను ఏర్పాటు చేయనున్నదని గనులశాఖ సహాయ మంత్రి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నేడిక్కడ తెలియజేశారు.

గనిలో చిక్కుకొని పోయిన వారిని రక్షించేందుకు ప్రభుత్వం దేశంలో ఎలా, ఎలా ఎలా వనరులన్నింటిని సమీకరిస్తున్నదని ఎత్తిచూపిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

ప్రమాదం వివరాలు గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఫోన్‌లో తెలియజేశానని అన్నారు

గని మండి నీటిని తోడే యంత్రాలను, ఇతర సాధనాలను వెంటనే పంపాలని ప్రధాని పలు దేశాలను కోరారని అన్నారు.

గనిలో చిక్కుకొనిపోయిన వారిలో అనేక మంది సజీవంగా వుండాలని నాకు నమ్మకమున్నదని అన్నారు,

మొదటి షిఫ్టులో పని చేస్తున్న కార్మికులంతా గనిలో చిక్కుకొనిపోయారని అన్నారు.

మైన్ ఇంజనీర్ లెక్కల ప్రకారం దాదాపు 11 కోట్ల గ్యాలన్ల నీరు గనిలో ప్రవేశించిందని, దాన్ని తోడేందుకుదాదాపు 10 రోజులు పట్టుతుందని చెప్పారు

అంతకుముందు శ్రీ యాదవ్ కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘుమాధరెడ్డి ప్రమాదస్థలాన్ని సందర్శించారు.

గనిలో చిక్కుకొని పోయిన వారి బంధువులు అనేకమంది అక్కడికి వచ్చారు వారి సమస్యలను మంత్రులు ఆలకించారు ప్రమాదంలో చిక్కుకున్న వారికుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలనని అన్నారు

పరిశ్రమలపై విద్యుత్ పెనాల్టీలు

ప్రభుత్వ పునఃపరిశీలనకు విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబర్ 28

అత్యవసరపరిస్థితి దృష్ట్యా విద్యుచ్ఛక్తిని పరిశ్రమలు పరిమితిమించి అధికంగా వినియోగిస్తున్నందుకు విధిస్తున్న పెనాల్టీలు చక్కగా వుండాలన్న పారిశ్రామికుల వాదనలను ఎలక్ట్రిసిటీ సానుభూతిలో పరిశీలించాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అర్. దేవరదామిరెడ్డి కోరారు

నిన్న రాయంతం గుంటూరులో జరిగిన భారత వాణిజ్యమండలి 34 వ వార్షిక సర్వసభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

కర్నూలు, అనంతపూర్ జిల్లాలలో వాణిజ్య పన్నులశాఖ అధికారులు అధికంగా పెనాల్టీలు విధిస్తున్నందుకు విరసనగా అత్యవసర సర్వసభలో సమావేశ ఏర్పాటు చేయటం జరిగింది కొంత మేరకు వారికోర్కెలు సమంజసమైనవిగా వున్నందున ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన అన్నారు

హైదరాబాదులో వెనుకబడిన జిల్లాగా ప్రకటించి పరిశ్రమల అభివృద్ధికి 15 శాతం సబ్సిడీని ప్రభుత్వం యిస్తున్నట్లు ఆయన తెలిపారు.

గుంటూరు జిల్లాను అభివృద్ధి చెందిన ప్రాంతంగా ప్రకటించి సబ్సిడీకి ఈ జిల్లాను పారిశ్రామికంగా వెనుకబడినదిగా పరిగణించి ఈ జిల్లాకు కూడా 15 శాతం సబ్సిడీ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన సూచించారు

ఈ సభకు వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ బి. వానారావు అధ్యక్షత వహించారు.

శ్రీ కొట్ట వెంకటేశ్వర్లు నివేదిక సమర్పించారు.

శ్రీ దేవరదామిరెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రం వెనుకబడిన ప్రాంతాలకు ఇస్తున్నటువంటి ప్రత్యేక సహాయ సబ్సిడీ ఎత్తికొన్ని జిల్లా అభివృద్ధికి వర్తింప చేయాలన్నారు.

ఆనంతరం, పుడ్డి సందర్శనం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కొతను ప్రాంతవారీకోటా విధానం రాష్ట్రానికంతా ఒకే విధంగా వర్తింపచేయాలని కోరారు.

తరువాత, పట్టణంలో వాణిజ్యశాఖ పరిశ్రమల ఎన్నికయిన శ్రీ హెచ్. నాంద శివరావు (ఎ. సి. కళాశాలకు బంగారు పతకాన్ని ఎ కె సి కళాశాలకు షీల్డులు అందజేయడం జరిగింది

రావిపాడులో 40 ఎకరాల చెరువు భూమి ఆక్రమణ

నందిగామ, డిసెంబరు 28

ఇక్కడికి 2 మైళ్ళ దూరంలోగల రావిపాడు గ్రామంలోని అయ్యం భట్టవారి చెరువులోగల సుమారు 40 ఎకరాల భూమిని 7 గురు వ్యవసాయ కార్మికులు నెమ్మదిగా ఆక్రమించుకున్నారు. వ్యవసాయ కార్మికులు ప్రదర్శనగా వెళ్ళి భూమిని ఆక్రమించారు

గ్రామ సర్పంచ్ పోలరాజు బి. ఎ. నరసయ్య కొలకమూడి అంతయ్య, అతని తమ్ముడు దాసు అదేపని భూస్వాములు ఆక్రమణ దార్లను అరెస్టు చేయించేందుకు గాను తప్పుడు రిపోర్టులిచ్చారు.

అయితే లాలూకా తహశీల్దారు శ్రీ అర్. వెంకటేశ్వరులు, సర్వేపరిపాలన రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ రామమూర్తి అలాగే కానిస్టేబుళ్ళు వెళ్ళి క్రమశిక్షణతో కట్టెలు, తుప్పలు కొడుతున్న వ్యవసాయ కార్మికులను చూసి వాస్తవ పరిస్థితిని తెలుసుకొని, 20 ఆరుగురు కార్యక్రమంలో భాగంగా ఆక్రమణదార్లకు ఎలాంటి యిప్పించరాదని తెలియజేయాలంటే భూస్వాములు ఎట్టుడిలు ఎలపడయ్యాయి.

భూమిని ఆక్రమించిన వ్యవసాయ కార్మికులు 13 మంది పట్టుబడితే శ్రీయుతులు జి. బెంజమిన్, గొట్టిపాటి ప్రసంగించి కన్వీనరుగా ఒక కమిటీనివార్పాటు చేసుకున్నారు.

రెండు రోజులలో మొత్తం భూమిని ట్రాక్టర్లతో దున్ని, ఎంట వేయాలని నిర్ణయించారు.

అనంతరం శ్రీ బెంజమిన్ అధ్యక్షతన సభ జరిగింది సభలో ఏకగ్రీవ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చెంచయ్య, శ్రీయుతులు గోవిందరాజు, నాగేశ్వరరావు ప్రసంగించారు.

భూమి ఆక్రమణ కార్య క్రమానికి శ్రీయుతులు బెంజమిన్ జి. ప్రసంగి రైతు నాయకులు శ్రీ రంజాలు నాయకత్వం వహించారు.

కాలానుగుణ్యంగా రాజ్యాంగంలో మార్పులు

అఖిలభారత న్యాయవాదుల సభ తీర్మానం

తిరుపతి, డిసెంబరు 29

జాతీయ ప్రయోజనాలకు అనుకూలంగా కాలానుగుణ్యంగా భారత రాజ్యాంగం మార్పు జరగాలని, మార్పులు ఒక పద్ధతిగా వుండాలని నేడిక్కడి అఖిల భారత న్యాయవాదుల మహాసభ తీర్మానించింది.

మహాసభను ఎలాపుడు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రముఖ న్యాయవాదులు హాజరయ్యారు

రాజ్యాంగాన్ని సవరించే సమస్యపై జరిగే చర్చల్లో ప్రజలు పాల్గొనవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇచ్చిన పిలుపుపట్ల మహాసభ హర్షం వెలిబుచ్చింది.

అమెరికా నుంచి పంపులు

చన్నాల బొగ్గు గనుల నీరు తోడివేత కు

కామారెడ్డి, డిసెంబరు 29

దర్యాప్తుకొగునిలో 3.2 మందిదొగ్గు వి కార్మికులను చుట్టుముట్టిన నీటిని బయటకు తోడేందుకు అమెరికా నుండి అత్యంత శక్తివంతమైన పంపులను ఏ ఐ ఆర్ ఎల్ ద్వారా తెప్పించుటకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది

ఈ విషయాన్ని ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ఎన్. ఐ. విలేకరికి తెలియజేస్తూ అమెరికా గనుల శాఖ కొన్ని పంపులను పంపడానికి సంసిద్ధతను తెలిపిందనిఅన్నారు. ఒక్కొక్క పంపు గంటకు 2 00 గ్యాలెన్ల చొప్పున నీటిని బయటకు తోడివేయగలదని ఆయన చెప్పారు.

ట్రక్కు బోల్తాపడి 5 గురి మృతి

పూణే, డిసెంబరు 29

పూణా - బెంగుళూరు జాతీయ రహదారిపై నిన్నరాత్రి ట్రక్కు బోల్తాపడటంతో 5 గురు మరణించారు. మరో 9 మందికి గాయాలు తగిలాయి

మరణించిన వారిలో 3 సంవత్సరాల పసిబిడ్డ వున్నది

గాయాలు తగిలినవారిని కూడా హాస్పిటల్‌లో చేర్చారు.

కూడికు సమీపంలోవున్న కృష్ణా కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీనుంచి బంతులార బస్తాలతో యీ ట్రక్కు వస్తున్నది.

ట్రక్కులో పెండ్లికి హాజరై వస్తున్న 15 మంది ప్రయాణికులు ప్రమాదం జరిగి నప్పుడు ట్రక్కులో వున్నారని పోలీసులు తెలియజేశారు.

బి. హెచ్. ఇ. ఎల్ కార్మిక ప్రాతినిధ్యం

11 మంది ఎంపిక

హైదరాబాద్, డిసెంబర్ 21

ఫ్యాక్టరీ స్థాయిలో కార్మికుల భాగస్వామ్య పథకం క్రింద హైదరాబాద్‌లోని భారత హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ యూనియన్ ఈ కింది వారిని ఎన్నిక చేసింది.

శ్రీ మెహదాబ్‌హుసేన్ సహాయాధ్యక్షులుగా, శ్రీయుతులు ఎ.ఉమామహేంద్రరావు, కె. నరసింగరావు, కృష్ణారావు కె సోమయ్య ఎన్. జగ్గయ్య, ఎస్.వి. రత్నం హుస్సేన్, కె. నారాయణరెడ్డి, నరసింహారావు, రవీంద్రరెడ్డిలు సభ్యులుగా వుంటారు.

కనీస సౌకర్యాలకు కూడా నోచుకోని పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థకార్మికులు

కార్మిక మంత్రికి యూనియన్ నాయకుల వినతి

విజయవాడ, డిసెంబరు 28

రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ కార్పొరేషన్‌గా మారి దిన దినాభివృద్ధి చెందుతున్నప్పటికీ అందులో ఎనిచేసే కార్మికులు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోని దుస్థితిలో వున్నారని కార్పొరేషన్ కార్మికుల ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ దండ్రశేఖర్ అజాద్ కార్మిక మంత్రి శ్రీ అంజయ్యకు విన్నవించారు.

20 అరుగురు కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాడి పరిశ్రమ గురించి చర్చించుటకు హైదరాబాద్ సెక్రటేరియట్‌లో పాడిపరిశ్రమ సంఘాలకు ప్రత్యేకంగా యీ నెల 26 న కార్మిక మంత్రి శ్రీ అంజయ్య సమావేశం ఏర్పాటు చేశారని, కానీ కారణాంతరాలవల్ల ఆ సమావేశం వాయిదా వెయబడిందని, అయితే కార్మికుల పరిస్థితులనువివరించి, వినతిపత్రం యిచ్చామని, తమ కోర్కెలపై చర్చించుటకు త్వరలో సమావేశం ఏర్పాటుచేయుగలమని మేనేజిమెంటుతో చర్చలు జరపగలమని మంత్రి హామీ యిచ్చారని శ్రీ అజాద్ తెలిపారు.

అదేరోజున పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ వెంకట రామిరెడ్డిని కూడా కలుసుకొని తమ డిమాండ్లను సమర్పించినట్లు, త్వరలో మేనేజిమెంటుతో చర్చలు జరిపేదనని అయన కూడా హామీ యిచ్చారని, యూనియన్ తరపున కోర్కెలను ముఖ్యమంత్రికి కూడా తెలియచేస్తానట్లు శ్రీ అజాద్ పేర్కొన్నారు.

మంత్రులకు చేసిన వినతిలో క్రింది విషయాలున్నాయి

ఎన్. ఎం. ఆర్. ఉద్యోగులను, కంటింజెంటు ఉద్యోగులను ఎన్. డి. సి లాగా, పీర్లు అసిస్టెంట్లుగా, క్యాన్‌చెర్సని ఎంకి స్థియనుగా, మేకానికి లుగా, క్లీనర్లుగా ఉద్యోగించుచుంటున్నారు ఈ ఎర్రిపాలో పనిచేసే కార్మికులను 10 నుండి 12 సంవత్సరాలు సర్వీసున్నవారు వారి సర్వీసును క్రమబద్ధం చేయలేదు. పి ఎఫ్ సౌకర్యం లేదు ఇంటిలేద్దే అలవెన్సులుగాని, కడుపు భత్యంగాని యివ్వబోగా, తక్కువ వేతనమిస్తూ, ఎక్కువ పనంపొంది ఉద్యోగుల దాన్యాలను సమ్మగిస్తున్నారు. కార్మికులలో సూటికి 90 మంది యిన్నా పదుపాయంలేక అగచాట్లు పడుతున్నారు.

కనుక ఇతర ఎర్రిపాలల్లో యిస్తున్న వేతనాల స్కేళ్ళను ఈ ఎర్రిపాలలో ఎన్. ఎం ఇ, ఎస్. ఇ ఇ, ఇ డి. ఇ డిప్లమో దారులకు దైనిస్తూ సీనియారిటీ ప్రకారం ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని, క్వార్టర్లు పదుపాయం కలుగించాలని, రాజమండ్రినుండి శ్రీకాకుళం వరకు డిపార్టుమెంటు ద్వారా నిర్వహించే పాల అమ్మకపు కేంద్రాలలో ఎనిచేసే వారందరికీ పూర్తి కాలం ఉద్యోగులుగా గుర్తిస్తూ 62-100 వేతనం స్కేలు యివ్వాలని శ్రీ అజాద్ విజ్ఞప్తి చేశారు. కనీస సౌకర్యాలయిన పిల్లలకు తాగుటకు భోజనశాల, మరుగుదొడ్లు కూడా యీ కార్మికులకులేవని అయిన విపరించారు.

ఎర్రిపాలు యూనియన్లో క్రింది స్థాయినుండి యూనియన్ కార్యకర్తల్ని పనిచేయడంలో తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ అజాద్ కార్మికమంత్రికి విజ్ఞప్తి చేశారు.

యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ పిన్నమరాజు ఎన్నారాజు కూడా పాల్గొన్నారు

గుప్తఆదాయం వెల్లడికి గడువు

విజయవాడ, డిసెంబరు 29

గుప్త ఆదాయం, గుప్తధనం ఎవరు స్వచ్ఛందంగా వెల్లడించడానికి యిక రెండు రోజులు మాత్రమే వ్యవధి వుంది. విజయవాడ ప్రాంతీయ ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనరు శ్రీ ఎం సీతారామయ్య ప్రకటించారు

పేదలకు న్యాయ సహాయం

లయన్స్ రీజినల్ సమావేశంలో జడ్జి శ్రీ వేణుగోపాలరావు విజ్ఞప్తి

తణుకు డిసెంబర్ 28

పేదలకు న్యాయ సహాయం అందించేందుకు సాధ్యమైనంత తరగా నిర్దిష్ట పద్ధతులు తీసుకొనాలని ఎస్సెమ్ గోదావరి జిల్లా సివిల్ జడ్జి శ్రీ వి వేణుగోపాలరావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

నేడిక్కడ జరిగిన లైన్స్ క్లబ్బుల ప్రాంతీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎలా జాలూకా డిస్ట్రిక్టు జడ్జి అనే విధులు కేటాయించి పేదలకు న్యాయ సహాయం పొందేలా ఆ పేదలను ఉపయోగించాలన్నారు 70 శాతంవున్న పేదలకు న్యాయ సహాయం అందించటం లేదన్నారు.

దేశ ప్రగతి లక్ష్యాలకు అనుగుణంగా న్యాయ చట్టాలను మార్చాలని కోరారు. సమాజంలో సామాజిక పరిస్థితులను దృష్టిలోపుంచుకొని కార్యాచరణ పద్ధతులలో మార్పులు తీసుకురావాలన్నారు, శ్రీ వేణుగోపాలరావు వారివినతులు ఎడపలచేశారు

సమావేశానికి ఎదాన అతిథి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ వి యస్ కృష్ణ ప్రసంగిస్తూ రాష్ట్రపరిశ్రమికీకరణకు పూనుకోవాలని సలహా యిచ్చారు సంస్థను లైనవారు సమాజంలోని పేదలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి డిప్యూటీడిస్ట్రిక్టు గవర్నరు శ్రీ కొత్తపల్లి రామారావు అధ్యక్షత వహించారు. అధికంగా సామాజికంగా వెనుకబడినవారికి సహాయపడే కార్యక్రమాలను చేపట్టాలని లైన్స్ క్లబ్బులకు విజ్ఞప్తి చేశారు. పేద బాలికలకు చదువుపట్ల దృష్టిసారి అధికం చేయాలని లైన్స్ క్లబ్బుల సభ్యులను కోరారు.

జాన్స్ చైర్మన్ శ్రీ టి మంగరాజు, శ్రీ ఎస్ తమ్మయ్యరాజు శ్రీ దిరిమేదండి మనాకయ్య, శ్రీ సి ఎం పేదమూరులు వివిధ క్లబ్బులు నిర్వహించుచున్న కార్యక్రమాలను సమీక్షించారు శ్రీ ఎం ఎ గోయింగా శ్రీ టి వెంకటేశ్వరరావు, శ్రీ జె సౌమిత్రి శ్రీ పి సీతారామరాజు శ్రీ జి సీతారామారావు, శ్రీ పి చెన్నకేశవులు వెనక సలంకరించారు. శ్రీమతి భారతి సమావేశ ప్రారంభ సూచకంగా జ్యోతిని వెలిగించారు శ్రీ వి. యస్ ఎల్. కృష్ణ మూర్తి కార్యదర్శి ప్రకటనలో వెలిగారు

విశాఖలో ప్రధాని సభకు రవాణా సౌకర్యాలు

అదనంగా 300 ఆర్.టి.సి. బస్సులు

విశాఖపట్నం డిసెంబరు 28

జనవరి 3 న యిక్కడి జరుగనున్న ప్రధాని ఇందిరా ప్రజలతో పాల్గొనుటకు ఆర్ టి సి అదనంగా 300 బస్సులు నడుపుతుందని రాష్ట్ర ఎక్సైజు మంత్రి నేడిక్కడి తెలిపారు

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ 63 వ సమావేశంలో ప్రసంగించేందుకు ప్రధాని విశాఖపట్నం వస్తున్నారు

ప్రధాని పర్యటనకాలంలో ఎటువంటి ప్రధాని మార్గాలలో ప్రత్యేకంగా సిటీబస్సులు కూడా నడుపుతారు. మంత్రి ఎత్తిచూపిన వాటికి చేశారు రకం సంబంధించి మహిళలకు ఇచ్చిన వార్డులలో 50 శాతం కన్‌సెషన్ వుంటుంది

ప్రధాని ఎన్నికల సందర్భంగా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను శ్రీ రెడ్డి రాజమండ్రి ఎలాస మంత్రి తమ్మవ భాగీకి ప్రజలు సభకు హాజరయ్యేందుకు వీలుగా రెండు రైళ్ళు కూడా నడుపుతున్నారు.

విజయవాడ గుడివాడల మధ్య ఆర్.టి.సి బస్సులు

విజయవాడ డిసెంబరు 28

కొవటగుంట దిగి కూలిపోయినందున గుడివాడ-విజయవాడ ఆర్ టి సి సర్వీసులు కలవపాడు, కొమ్మూరు, ఉయ్యూరుల మీదుగా నడుస్తాయి. వాహనాలు దూరమైనప్పటికీ విజయవాడ ఆర్ టి సి. డి కనకమాణిక్యం ఎస్ సి వెంకటరావు యిచ్చిన ప్రకటనలో తెలిపారు

పాడిగింపు

(1 వ పేజీ తరువాయి)

దన్నదని 1971 72 ఎన్నికల్లో మహత్తర కూటమిని ఓడించిందని చెప్పారు

ప్రధాని గాంధిని పొలాండ్‌నుండి శ్రీ జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీదేశాయ్ సంధి ఇనసండ్ అనందమార్గ్ దాకా వివిధ అతివాద, మితవాద రాజకీయపార్టీలను ఎలా తన నాయకత్వం క్రిందికి తెచ్చుకున్నదో తన ప్రసంగంలో వివరించారు.

1969 లో కాంగ్రెస్ చీలిపోయినప్పుడే ప్రతిపక్షాలదుష్ట ఎత్తుకు ప్రారంభమైందని తెలుపుతూ 1971 లోక్‌సభ సభ ఎన్నికలలో త్రిపక్షాలు 'మహాకూటములుగా ఏర్పడిన విషయాన్ని ఆయన వస్తాంలచాలు ఎన్నికల్లో ప్రజలు ఘోర పరాజయం పొందాయని దుష్ప్రచారం సంవత్సరం అసెంబ్లీలు జరిగిన ఎన్నికల్లో కూడా వాటికి అదే గతి పట్టిందని పకటించారు అని తీవ్రమైన నిరాశా నిస్పృహలకు గురయ్యాయని ఎద్దేవా చేశారు

నిరాశా నిస్పృహలతో హింసాకాండకు రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు వాళ్ళుపూనుకొని కాంగ్రెస్‌ను అధికారం నుంచి పైకి దొలగించడానికి యత్నించాయని అన్నారు.

కాంగ్రెస్‌ను దెబ్బతీస్తే దేశాన్ని దెబ్బతీసినట్లే అవుతుందని విచ్ఛిన్నకర శక్తులు కాంగ్రెస్‌పై దాడులు ప్రారంభించాయని కాంగ్రెస్ ఎదుర్కొన్నప్పుడు కాంగ్రెస్ సంఘటితమై పోరాడి దాన్ని ఎలా భగ్నం చేస్తున్నదీ, కొంత మంది చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ దివాలాకోరుతనమైతే పోరాడి దాన్ని ఎలా భగ్నం చేస్తుందని ప్రశ్నించారు కాంగ్రెస్ మాత్రమే సామాజిక, ఆర్థిక మార్పులు తేగలదన్నారు.

ప్రభుత్వం నియంతృత్వశక్తిగా మారిందని ఆరోపించడం ప్రజల తిరస్కారానికి అవమానపరచడమే కాగలదన్నారు

అత్యవసర పరిస్థితి ప్రకటన దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమైతే వుండింటే ప్రజలీపాటికి నిరసన వ్యక్తంచేసి వుండున్నారు.

చెప్పులు పోయిన మంత్రి తంటాలు

కామారెడ్డినగర్, డిసెంబరు 29

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి డాక్టరి కంకరేడ్డి నారాయణ్ కొత్త చెప్పులను పోగొట్టుకున్నాడు

రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో నిన్న రాత్రి జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానంతరం బయటకొచ్చిన శ్రీ శర్మ కొత్త చెప్పుల కొరకు తగ వెతకారు అయినా అవి దొరకలేదు

తర్వాత వట్టి కాళ్ళతోనే వెళ్ళి మరో జత స్లిప్పర్స్ కొనుక్కొన్నాడు

"నేను కొనుక్కొన్న వాటిలో అతి ఖరీదైన చెప్పులవే అవి" శ్రీ శర్మ ఫిర్యాదు చేశారు.

రౌండ్ టేబుల్ సమావేశానికై

డి. ఎం. కె. విజ్ఞప్తి

కొయంబత్తూరు డిసెంబరు 28

సాధారణ పరిస్థితులనుద్దరణకై తర్వులు అరెస్టయిన అన్ని పార్టీల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరుతూ డి ఎం కె రాష్ట్ర మహాసభ ఏక గీరవం తీర్మానించింది.

అన్ని పార్టీలకు తగిన అవకాశాలు, అనుకూలమైన వాతావరణం కల్పించటం ద్వారా సమస్యలపై ప్రకటించటం ద్వారా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా చూడాలని మరో తీర్మానంలో డిమాండు చేసింది 1976 లోనే పార్లమెంటుకు, తమిళనాడు శాసనసభకు రెండేసి ఎన్నికలు నిర్వహించబడాలని ఆ తీర్మానం కోరింది

అన్ని జాతీయ భాషలకు సమాన హోదా, అభివృద్ధికి అవకాశం యివ్వాలని కోరుతూ యింకొక తీర్మానం చేశారు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా

కర్నాటక గవర్నర్‌గా శ్రీ దీక్షిత్ నియామకం

న్యూఢిల్లి డిసెంబరు 28

కేంద్ర మాజీమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ కర్నాటక రాష్ట్ర గవర్నర్‌గా నియమించబడినట్లు రాష్ట్రపతి భవన్ నుండి వెలువడిన ప్రకటన తెలిపింది.

ప్రస్తుత కర్నాటక గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమితులైనట్లు ఆ ప్రకటన పేర్కొన్నది

వారు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి యీ నియామకాలు అమల్లోకి వస్తాయి.

శ్రీ దీక్షిత్ కేంద్ర షిప్పింగ్, రవాణా మంత్రి పదవికి నవంబరు 30 న రాజీనామా చేశారు. ఆ శాఖను శ్రీ ఎస్ ఫిల్లాసికు అప్పగించటం కూడా జరిగింది.

బంగ్లా పరిణామాలపై ఆందోళన

చండీఘర్, డిసెంబర్ 28

బంగ్లాదేశ్‌లో ఇటీవలి విషాదకర పరిణామాలపట్ల కాంగ్రెసుపార్టీ "తీవ్ర విచారాన్ని ఆందోళనను" వెలిబుచ్చుతూ బంగ్లా స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతలపై భారతకు ప్రయోజనాలు ఆధారపడి ఉన్నాయని తెలిపింది.

అంతర్జాతీయ పరిస్థితిపై ఏ. ఐ. సి. సి సమర్పించనున్న ముసాయిదా తీర్మానం యీ విషయాన్ని పేర్కొంది. బంగ్లాదేశ్‌లోని విషాదకర పరిణామాలు ఆ దేశ ఆంతరంగిక వ్యవహారాలేనని తెలిపింది అయితే పొరుగు దేశంలోని రాజకీయ ఒడిదుడుకులకు గురికాకుండా పట్టించుకోకుండా ఏదేశమూ ఉండలేదని స్పష్టం చేసింది.

దక్షిణాసియా ప్రాంత దేశాల తీవ్ర వ్యతిరేకతను భారతు చేయకుండా డిగోగార్షియాలో సైనిక స్థావరం ఏర్పాటు విస్తరణకు పూనుకుంటున్న యత్నాలను గర్హించింది.

"బంగ్లాదేశ్ సకల ఎర్రిపాలకు తట్టుకుని సుస్థిరంగా పట్టిష్టంగా అభివృద్ధిచెందేందుకు ప్రజాస్వామ్య పద్ధతులు ఎన్నికల విధానాలకు కట్టుబడి తన ప్రజల దరి ప్రయోజనాలనూ సంక్షేమాన్ని సంరక్షించుకుంటుంది" అభిప్రాయం ప్రకటించింది.

సోషలిస్టు, అలీన దేశాలకు ప్రశంస

భారత్‌లో అంతరంగికశక్తులు యత్నాలు విదేశ శక్తులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను అర్థం చేసుకుని, ప్రకటించిన "అలీన ప్రపంచం, సోషలిస్టు దేశాల" గురించి తీర్మానం ప్రత్యేకంగా పేర్కొంది

హెల్సింకీ ఒప్పందం సూచన సహజీవన యుగానికి నాంది పలికిందనీ, స్థాయి సమస్యా ప్రపంచంలో అన్ని ప్రాంతాలకు విస్తరించాలనీ అభిప్రాయం ప్రకటించింది.

"పొరుగు దేశాలలోనూ అటువైపైనా జరుగుతున్న పరిణామాలను ప్రస్తావిస్తూ వాటి "విశాలమైన నీడలు మనదేశంపై కూడా పడి, మన భద్రతను దెబ్బ తీయకుండా ఉండేందుకు సరిహద్దుల్లో సమాధాన చేయవలసిన మరింత నిఘా అత్యవసరం" అని తెలిపింది.

నిష్ఠూ ఒప్పందం షేరకు పాకిస్తాన్‌తో ద్విపక్ష సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేందుకనే భారత విధానాన్ని బలపరిచింది.

న్యాయం కోసం పోరాడుతున్న అరబ్ రాజ్యాలకు తోడ్పాటు ప్రకటించింది

శాంతికి ముప్పు వాటిలుతున్న ఈ తరుణంలో సామ్రాజ్యవాద వ్యతిరేక వలస వ్యతిరేక శక్తులబలం, సంఘీభావం పెరగడానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పేర్కొంది. వియత్నాం ప్రజల స్వాతంత్ర్య పోరాట వీరోచిత విజయాలన్ని హర్షించింది. తిరిగి ఏకమైన వియత్నాం, సుస్థిర ప్రగతిశీల కాంబోడియా, లావోస్‌లు అగ్నేయాసియా అలో శాంతి, సుస్థిరత, భద్రతలకు ప్రధానాంశాలు కాగలవని తెలిపింది.

పోర్చుగీసు వలసవాదం నుండి మొజాంబిక్, కేప్ వర్దీ, గినీ బిసావ్, సావోటోమ్ ప్రిన్సిపె, అంగోలాస్వాతంత్ర్యాన్ని హర్షించింది. జాత్యహంకారానికి వ్యతిరేకంగా పోరాడుతున్న జింబాబ్వే, నాంబియా, దక్షిణాఫ్రికా ప్రజలను బలపరిచింది

కార్మికుల భాగస్వామ్య పథకం

అమలుకై పరిశ్రమల అధిపతులకు కాంగ్రెస్ విజ్ఞప్తి

చండీఘర్, డిసెంబరు 28

యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్య పథకాన్ని దేశంలోని పెద్ద పరిశ్రమలన్నిటి తక్షణమే అమలుచేయాలని కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

"అక్రమ లేఖాలేమీ మోటుబాటు, అరకొర అమలు సహించబోము" అని అత్యవసర పరిస్థితిపై ఏ. ఐ. సి. సి. ముసాయిదా తీర్మానం హెచ్చరించింది. పారిశ్రామిక శాంతికై ప్రధాని విజ్ఞప్తిని కార్మికులు "బ్రహ్మాండంగా స్వీకరించడం"పట్ల కృతజ్ఞత తెలిపింది "పొంగ నిల్వలు, బోనస్ మార్కెటింగ్, ఎగుమతి ప్రోత్సాహకాలు వంటి సమస్యలు ఎత్తిచూపి కార్యకలాపాలను స్వస్థిపరచాలని ప్రైవేటు రంగాన్ని కోరింది

అయితే "అభివృద్ధిక్రమాన్ని త్వరితం చేయడంలో సామాజికంగా చైతన్యవంతమయిన ప్రైవేటు రంగానికి ప్రయోజనకరమైన పాత్

పలు ప్రాంతాల్లో విప్లవ దీప్తితో స్వర్ణోత్సవాలు

విజయవాడ, డిసెంబరు 28

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విప్లవోద్యమాలకు పునరంకితమవుతూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించబడ్డాయి.

ఆకర్షణీయమైన అలంకరణలతో, అరుణ పతాకాల ఆవిష్కరణ సందర్భంలో పలు ప్రాంతాల్లో విప్లవదీప్తి, చైతన్యం వెల్లివిరిసింది.

కొత్తగూడెంలో

కొత్తగూడెం పట్టణ కమ్యూనిస్టుపార్టీ, యువజన సమాఖ్య ఆధ్వర్యాన కిన్నెరసాని కల్యాణమండపం గ్రౌండ్స్ ఎదుగా వెయ్యి మందితో బహిరంగసభ జరిగింది. విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ అప్పారావు అధ్యక్షత వహించారు.

రెడ్ యూనియన్ నాయకులు శ్రీ కోమరయ్య, శ్రీ నారాయణ్ వార్టీ నాయకులు శ్రీ గురుప్రసాదరావు, యువజన నాయకులు శ్రీ రాధాకృష్ణారావు, పేక్ ఇమాం పార్టీ చరిత్ర గురించి ప్రసంగించారు. కొత్తగూడెం, ఇల్లెందు ప్రజానాట్య మండలులు సాంస్కృతిక ప్రదర్శన లిచ్చాయి.

ఈ సందర్భంగా గజులరాణాంబస్టీ హనుమాన్ బస్టీ చూడి దిలలో బహిరంగ సభలు జరిగాయి గౌతంపూర్‌లో శ్రీ ఎ. కొమరయ్య అరుణపతాకాన్ని ఎగురవేశారు శ్రీ కొమరయ్య, పార్టీ నాయకులు శ్రీ కె శంకర్ ప్రసంగించారు

చుక్కలూరులో

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా చుక్కలూరు గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు జరిగాయి.

గ్రామంలో అలంకరణలతోపాటు పార్టీ జెండాలు ఎగురవేశారు

ఈనెల 24 రాత్రి బహిరంగసభ జరిగింది.

గ్రామ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వోబులేసు సభకు అధ్యక్షత వహించారు.

ఈ సభలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ జె. నారాయణరెడ్డి, జిల్లాకమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ పి. వెంగమనాయుడు, పార్టీ చేసిన త్యాగాలను వివరించారు

అధ్యక్షుడు వందన సమర్పణతో సభ ముగిసింది

దరిశి తాలూకాలో

ప్రకాశంజిల్లా దరిశి తాలూకాలో భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవ సందర్భంగా ఈ నెల 20 న రాజంపల్లి కొత్తపల్లి గ్రామాలలో జెండా ఊరేగింపు, బహిరంగ సభలు జరిగాయి.

ఈ నెల 22 న వడమర, కంభంపాడు, ఈ నెల 24 న కురిచేడు గ్రామాలలో జండా ఊరేగింపు, బహిరంగసభలు జరిగాయి.

రాజంపల్లి, కొత్తపల్లి బహిరంగసభలలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు యస్ కాశిరెడ్డి, యం. శరభారెడ్డిలు, వడమర కంభంపాడు గ్రామసభల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు సూరపనేని స్వామిరెడ్డి, యం. శరభారెడ్డి, పొదిలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రేపూడి చినసుబ్బయ్యలు, దరిచేడు సభలో శ్రీ యం. శరభారెడ్డి, జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ ఈశ్వరరెడ్డిలు మాట్లాడారు

గుంటూరులో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు

కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవసందర్భంగా గుంటూరు ఎట్టణ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన ఈ నెల 19 న కళాశాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించబడ్డాయి

"శ్రీమతి విద్య ఆవశ్యకత" అను అంశము పైన 20 మంది కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు

ఉన్నత పాఠశాల విద్యార్థులకు "పనికట్టు ఆధారం సాంఘిక నరం" అను అంశముపైన 10 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు

వక్తృత్వ పోటీలు

ఈనెల 20 వ తేదీన "నేటి ప్రపంచం నీ బి ఏ విద్యార్థులకవాత" అను అంశం పైన 10 మంది విద్యార్థులు వక్తృత్వ పోటీలలో పాల్గొన్నారు

సెమినార్

ఈనెల 21 వ తేదీన విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన ఇస్కుస్ కార్యాలయము పైన "కమ్యూనిజంలో యువతరం" అను అంశంపైన సెమినార్ జరిగింది

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. గోపాలకృష్ణ ఎలా వ్యవస్థాపకులు శ్రీ ఎ వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సి జగన్నాథం విద్యార్థి యువజన ఉద్యమాలు దారిలో కమ్యూనిస్టుపార్టీ ఇచ్చిన తోడ్పాటు, సత్యాన్వేషణ గురించి వివరించారు

వ్యాసరచన, వక్తృత్వపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 26 వ తేదీ గ్రామంగ్రంథాలయ గుంటూరు ఆధ్వర్యంలో జరుగు స్వర్ణోత్సవ సభలలో బహుమతులు అను అందజేస్తారు,

కొండపిలో

ప్రకాశంజిల్లా కందుకూరు తాలూకా కొండపిలో భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా 50 వెండికాలు లంకంత 100 బిందెలు తప్పెటలతో అమరవీరులైన కొండపిమాజీ బోలోగ్ ప్రచార వీధిగుండా పూర్ణకుంభం ఊరేగింపు జరిగింది

అనంతరం అధికారిక అమరవీరుల స్థూపము వెంకటయ్య (శంకరయ్య ఎం ఎ) ఆవిష్కరించారు తరువాత దివి శంకరయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది తమ సందర్భంగా పి. వి. శేషాచార్యులను సన్మానించారు కొండపి రామయ్యకు శిక్షాంజలి ఘటించడం జరిగింది 50 త్యాగులు 50 పుష్పగుచ్చములతో అశేషభారత అమరవీరులకు జోహార్లు అర్పించడం జరిగింది

బహిరంగ సభలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కె రాములు ఉపన్యాసకులను పరిచయం చేస్తూ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ నిర్మాణము, కొండపి కాలనిర్మాణము గురించి వివరించారు

తరువాత శ్రీ దివి శంకరయ్యగారు మాట్లాడుతూ, పార్టీ ఉద్యమాలు, పోరాటాలు గురించి మాట్లాడారు

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీఘడసల వెంకట సుబ్బయ్య స్వర్ణోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. ఇంకా జిల్లా యువజన నాయకులు యమ్ సి వెంకటేశ్వర్లు జిల్లా మహిళా సంఘ కార్యదర్శి శ్రీమతి కూనంనేని అరుణ, పి. వి. శేషాచార్యులు మాట్లాడారు.

ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘానికి రు. 116 లను సంఘ నిధి అందించారు.

గోగినేనిపాలెం శాఖను డిశ్రీకె కోటయ్య కట్టవాపాలెం శాఖనందున శ్రీ ఎ వీరయ్య రైతు సంఘం తరపున ఎ. వెంకటేశ్వరు పూలమాలలు వేశారు

అనంతరం వృద్ధ నాయకులు బొంతయ్య పి వి. శేషాచార్యులను శాలువలతో సన్మానించారు పి వి శేషాచార్యుల అమరవీరులకు జోహార్ల గీతముతో సభ ముగిసింది.

రాజోలులో

తూర్పుగోదావరిజిల్లా రాజోలులో ఈనెల 23 న శ్రీ కసు మూరి రంగరాజు అధ్యక్షతన స్వర్ణోత్సవ బహిరంగసభ జరిగింది.

ఈ సందర్భంగా పార్టీకి సేవచేసిన శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, శ్రీ పిల్లి రంగయ్యశెట్టి శ్రీ కసుమూరి రంగరాజు, శ్రీ పలవల సుబ్బారావులను సభలో సన్మానించారు

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మూపతి వెంకటనరసయ్య సభలో ప్రసంగిస్తూ వారి త్యాగాలను ప్రశంసించారు.

అమరవీరుడు శ్రీ కందికట్ల నాగభూషణం, కానలోయిన జన్నాధం, గుర్రిల వెంకటరెడ్డి, అల్లూరు బుచ్చిరామరాజు, గుర్రం వెంకటరెడ్డి దొంగ నర సింహమూర్తి రాపాక సూర్యనారాయణ బోడిపాటి నరసింహారావు అల్లూరు వెంకట కృష్ణంరాజు, అల్లూరు సోమరాజుల పేరిట విశేషాలను వివరించి, వారికి శ్రద్ధాంజలి ఘటించారు

అలాగే రాజోలుతాలూకా ఉద్యమ చరిత్ర కలోనమైన ప్రభుత్వ బ్రూట నిర్బంధానికి భయపడని చిత్రహింసలకు బైర్పడని వెళ్ళిన కామ్రేడ్సును, పార్టీకి అండదండలు నిచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు

అనంతరం జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అలూరు వెంకట్రామరాజు తాలూకాలో 1930 నుండి పార్టీ అభివృద్ధి క్రమంలో సంభవించిన కష్టనష్టాలు సాధించిన విజయాలు విస్తారంగా వివరించారు అధ్యక్షులు తుదివలుకలతో సభ ముగిసింది

సైకిల్ ర్యాలీ

సభకు ముందు గొంది, రామచంద్రపురం, సఖినేటిపల్లి, అంబాజీపేట, మలికిపురం, గుడిమెళ్ళలంక, శివకోడు, రావులపాలెం గ్రామాలలో 100 సైకిళ్లతో ఊరేగింపు జరుపుతూ, పార్టీ స్వర్ణోత్సవాలను గూర్చి ప్రచారం చేయటం జరిగింది

పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం

తూర్పుగోదావరిజిల్లా, రాజోలు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యాలయానికి నిన్న రాజోలులో కమ్యూనిస్టువాయకులు శ్రీ కసుమూరు రంగరాజు గ్రామ భోత్సవంచేశారు.

ముమ్మిడివరంలో

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరంలో భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవ సభ ఈనెల 23 న తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నిట్టల భరతరావు అధ్యక్షతన జరిగింది

సభ ప్రాముఖ్యతనుగూర్చి పట్టణ కమిటి కార్యదర్శి శ్రీ వసదర్శి సత్యనారాయణ వివరించి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు చింతపల్లి కృష్ణమూర్తి, రెడ్డి కొండలరావు ప్రసంగించారు. వక్తలు తమ ప్రసంగంలో కమ్యూనిస్టుపార్టీ 50 సంవత్సరాల చరిత్ర విజయాలను వివరిస్తూ, ఈ సందర్భంలో తాలూకాలో నిర్వర్తించకోవలసిన పోలీసు కాల్పులకు గురయై మరణించిన శ్రీ సంగారి సుబ్బారావుకు జోహార్లు అర్పించారు.

శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి తన సోవియట్ పర్యటన విశేషాలను క్లుప్తంగా వివరించారు.

తాలూకాలో ముఖ్య సెంటర్లలో పార్టీ పతాకాలను ఎగురవేసి, గోడలపై స్వర్ణోత్సవాలు గురించివ్రాసి, తోరణాలు కట్టి ఉత్సవాన్ని జరిపారు.

అంబాజీపేటలో

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా అనుపూపుం తాలూకా అంబాజీపేట గ్రామంలో యీ నెల 20 న ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఎదాని ప్రకటించిన 20 సూత్రముల రాష్ట్ర కార్యక్రమం అమలుకు కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న కృషి వివరించారు.

సమావేశమునకు అనుపూపుం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ లంపూడి సూరన్న అధ్యక్షత వహించారు తొలుత తాలూకా పార్టీ సభ్యులు శ్రీ పండు సూర్యారావు అతిథులను పరిచయం చేస్తూ స్వాగతం ఎలికారు సమావేశములో జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు, వ్యవసాయ, కార్మిక నాయకులు శ్రీ ఈదర దేవదానం వ్యవసాయ కార్మికుల సమస్యలను వివరించారు

అంబాజీపేట అంతటా ఎర్ర జెండాలతో శోభాయమానంగా అలంకరింపబడి ప్రజలనుద్దేశ పరిచే విధంగా అలంకరింపబడింది.

శ్రీ కృష్ణమూర్తి ప్రసంగించారు.

నేలపూడి నూనెన్న వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

రామచంద్రపురంలో

ఈనెల 24 న రామచంద్రం 4 గంటలకు రామచంద్రపురంలో పాత్రుడు వద్ద పట్టణకమిటీ కార్యదర్శి శ్రీ రంగేటి పైడిరావు అధ్యక్షతన స్వర్ణోత్సవాల సందర్భంగా బహిరంగసభ జరిగింది

భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ సాధించిన విప్లవపోరాటాలను తాలూకా కార్యదర్శి శ్రీ పెనుమాటి వెంకట్రావు వివరించారు. తర్వాత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ రంగేటి వెంకట్రావు, తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీయస్. సుబ్రహ్మణ్యం మాట్లాడారు.

బహిరంగసభ అనంతరం 20 గ్రామాల నుండి వచ్చిన 1000 మంది ప్రజలతో ఊరేగింపు జరిగింది.

ఊరేగింపు ముందుభాగాన రామచంద్రపురం ప్రజానాట్యమండలివారు విప్లవగీతాలు పాడుతూ ముందుకు నడిచారు. ఊరేగింపు అక్షరాలా విజయవంతంగా జరిగింది.

ఊరేగింపు అనంతరం తాలూకా తరపున సన్మానపత్రం అందజేయడం జరిగింది.

పెద్దముప్పారంలో

ఈనెల 28 న రాజంపల్లి, కొత్తపల్లి, రాచర్లలకెళ్లకుదురు రామన్నగూడెం మూడెపు గ్రామాలలో గ్రామ సమావేశాలు జరుపుకున్న అనంతరం పెద్ద ముప్పారంలో 3 వేల మందితో బహిరంగసభ జరిగింది.

సభలో శ్రీయుతులు యం. వెంకటమల్లయ్య, టి వెంకట్రామ నర్సయ్య, బి సోమయ్య జి. నర్సింహారెడ్డి ఎ. సుబ్బారావు బద్దు తదితరులు మాట్లాడారు.

నారాయణపురంలో

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 23 న బొమ్మిలి తాలూకా నారాయణపురంలో ప్రాంతీయ జనరల్‌బాడీ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి 100 మంది పార్టీ సభ్యులు. నాలుగు మండలాలు హాజరయ్యారు

వ్యవసాయ కార్మిక సంఘార్యక్షులు శ్రీ నీలకంఠం అధ్యక్షత వహించిన యీ సమావేశంలో జిల్లాపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ గోవిందరాజులు, శ్రీ వి చిన్నలు ప్రసంగించారు

మంగళగిరిలో

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా మంగళగిరి పట్టణ కమ్యూనిస్టు పార్టీ, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన 1 వ వార్డులో జరిగిన బహిరంగసభకు శ్రీ కరణం పైడయ్య అధ్యక్షత వహించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ కొట్ల త్రిరామమూర్తి సభ ఉద్దేశ్యం వివరించిన అనంతరం మంగళగిరి మొట్టమొదట కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో ప్రధాన భాగస్వాములైన శ్రీ రాజువరపు కోటేశ్వరరావు శ్రీ పూరి కోటేశ్వరరావు, శ్రీ కొమ్మూరి సీతారామయ్య, డాక్టర్ వి నారాయణరావు శ్రీ గొట్టిపాటిమురహరి రావు శ్రీ తొన్నాదుల సూర్యనారాయణలను పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చిమ్మపనాగమాపణం వేదికపైకి ఆహ్వానించి మంగళగిరిలో కమ్యూనిస్టుపార్టీని ఎర్పాటు చేయడంలో వారు ఎదుర్కొన్న యిబ్బందులను వివరించారు.

అనంతరం రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేమూరి శ్రీకృష్ణగారినమరుచితరీతిని సన్మానించారు మంగళగిరిలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పాల్గొని మరణించిన వారికి జోహార్లు అర్పించారు.

సభలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తాళ్ళూరామకృష్ణయ్య పదానంఘం నిర్మాణం ప్రాముఖ్యతను గురించి శ్రీ రామవరపు కోటేశ్వరరావు మంగళగిరి లో తమ తొలిరోజుల అనుభవాలు గురించి మాట్లాడారు

సభలో గుంటూరు ప్రజానాట్య మండలి వారు విప్లవ గీతాలు పాడారు.

జంటనగరాలలో ప్రచారోద్ధృతి

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరిస్తూ నగరంలో అనేక చోట్ల యువజన విద్యార్థి కార్యకర్తలు దళాలుగా ఏర్పడి ప్రచారం చేశారు.

గౌలిపురా ప్రాంతంలో తిరిగిన ప్రచార దళానికి రమేష్, మహేశ్ తదితరులు నాయకత్వం వహించారు. హైదరాబాదు యువజన నాయకులు శ్రీ నర్సింగ్ దళం వెంట వున్నారు యింటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు

కాచిగూడలో శ్రీయుతులు ప్రభాకర్, బ్రిజ్‌లాల్ నాయకత్వాన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నగర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ వెంకటేశ్ ప్రచారం దళంలో పాల్గొన్నారు

రాంనగర్‌లో విద్యార్థి, యువజనులు, యువ మహిళలు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీయుతులు నర్సింగ్, పావని అరుణ, వనశ్రీల నాయకత్వాన ప్రచారదళం రాంనగర్‌లోని ప్రతియింటికీ వెళ్ళి కరపత్రాల ద్వారా భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం జరిపారు.

ఇంకా బషీర్‌బాగ్ అజిత్ మెట్, పత్తేనగర్, సీతాఫల్‌మండి, సుల్తాన్ బజార్‌లలో యువజన విద్యార్థులు ఇలాంటి ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు

అన్నిచోట్ల యువకులు, విద్యార్థులు సమష్టికృషితో ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

పనత్‌నగర్, బాలానగర్‌లలో

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాదులోని పారిశ్రామిక ప్రాంతమైన పనత్‌నగర్, బాలానగర్‌లలోనున్న పార్టీ యీ నెల 24 న 75 మంది సభ్యులకు పార్టీ ప్రతిక కార్యక్రమానికి సంబంధించి సభ ఏర్పాటు చేసింది

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సమితి సభ్యులు శ్రీయుతులు ఎ. రాములు, ఎ. నాగేశ్వరరావు, పనత్‌నగర్ ఏరియా పార్టీ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు రత్నాకర్, శ్రీనివాసులు, హైద్రాబాదు పట్టణ సమితి సభ్యులు శ్రీయుతులు సభాపతి హరిప్రకాశ్‌లు పాల్గొన్నారు.

సభకు శ్రీ ఆర్. బిలాం అధ్యక్షత వహించాడు

శ్రీ సభావతి, బిలాంలు తాము పాల్గొన్న తెలంగాణా పోరాటంలోని రహస్య జీవిత అనుభవాలు, పోరాట అనుభవాలు వివరించారు.

ప్రముఖ అభ్యుదయ రచయిత్రి శ్రీమతి యలమంచి తాయారు మాట్లాడారు

ఈ కార్యక్రమంలో వి. హెచ్ ఇ యల్. ప్రాగ, అక్విన్, ఇ డి పి ల్ శ్రీరాం రెడ్డి, వివిధ రేషన్ యింటర్‌వీన్ తదితర పారిశ్రామిక కార్మికులు మరియు యితరులు పార్టీ ప్రతిక తీసుకున్నారు.

సుల్తాన్‌బజార్‌లో

డిసెంబరు 25 ఒకే రాజున ఏకబోట్ల సభలు జరిగాయి

సుల్తాన్ బజార్‌లో యువజన సమాఖ్య విద్యార్థి ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ వై వి రావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె యల్. మహేంద్ర అరుణ ఎతాకం ఆవిష్కరించారు.

హైదరాబాదు యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. రామకృష్ణారెడ్డి స్థానిక విద్యార్థి ఫెడరేషన్ నాయకులు సుధాకర్, శ్రీ కె యల్. మహేంద్రలు ప్రసంగించారు.

అబిడ్స్ మెట్

అబిడ్స్ మెట్‌లో యువజన సమాఖ్య, కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యంలో శ్రీ యిల్లం అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీయుతులు కె యల్. మహేంద్ర యస్. రామకృష్ణారెడ్డి స్థానిక కమ్యూనిస్టు వార్డు శాఖ కార్యదర్శి శ్రీ యాదగిరి ప్రసంగించారు

బషీర్‌బాగ్

బషీర్‌బాగ్‌లో శంభునగర్ యువజన సమాఖ్య ఆధ్వర్యాన అర్యంత వైభవంగా స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సభకు శ్రీ సుదేంద్ర అధ్యక్షతవహించారు శ్రీ పద్మారావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు

రాష్ట్ర యువజన సమాఖ్య కోశాధికారి కుమారి ప్రేంలతవని నగర యువజన నాయకులు శ్రీ నర్సింగ్, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి రాంనర్సింహ పేకిందరాబాదులో

అంతకు ముందు రోజు రైల్వేస్టేషన్ దగ్గర ఎదుగా బహిరంగ సభను శ్రీ ప్రకాశ్ అధ్యక్షత వహించారు

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూరి శ్రీకృష్ణగారినమరుచితరీతిని సన్మానించారు మంగళగిరిలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పాల్గొని మరణించిన వారికి జోహార్లు అర్పించారు.

సభలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తాళ్ళూరామకృష్ణయ్య పదానంఘం నిర్మాణం ప్రాముఖ్యతను గురించి శ్రీ రామవరపు కోటేశ్వరరావు మంగళగిరి లో తమ తొలిరోజుల అనుభవాలు గురించి మాట్లాడారు

సభలో గుంటూరు ప్రజానాట్య మండలి వారు విప్లవ గీతాలు పాడారు.

పేకిందరాబాదులో

అంతకు ముందరోజు పేకిందరాబాదులో రైల్వేస్టేషన్ దగ్గర ఎదుగా బహిరంగ సభను శ్రీ ప్రకాశ్ అధ్యక్షత వహించారు

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె యల్ మహేంద్రదాదీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ పాస్కులేదు ప్రసంగించారు

చిల్కల్ గూడా

చిల్కలగూడాలో శ్రీ ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సభలో కె యల్ మహేంద్ర మార్క్సిజం చేయా నగర యువజన నాయకులు వెంకటేశ్ ప్రసంగించారు.

ఫతేనగర్

ఉదయం ఫతేనగర్‌లో జరిగిన స్వర్ణోత్సవ సభకు మాదగిరి అధ్యక్షతవహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె యల్. మహేంద్ర అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.

తరువాత జరిగిన సభలో శ్రీ కె. యల్ మహేంద్ర, నగర యువజన నాయకులు శ్రీ నర్సింగ్, నగర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి నాగేశ్వరరావు, శ్రీ శ్రీనివాస్‌లు ప్రసంగించారు.

ఎర్రగడ్డ

యోగిగడ్డలో జరిగిన సభలో నగర కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ వి నాగేశ్వరరావు యువజన నాయకులు శ్రీ శ్రీనివాస్ ప్రసంగించారు.

ఫుల్ క్ పేట

మలక పేటలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన సభ జరిగింది

శ్రీ రంగరాజు అధ్యక్షత వహించారు. నగర యువజన నాయకులు శ్రీ నర్సింగ్, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు వుద్యోగుల సమాఖ్య ఎదాన కార్యదర్శి శ్రీ వివేకానందరావు విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి రాంనర్సింహారావు, నగర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి నాగేశ్వరరావు ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ భావనారాయణ ప్రసంగించారు.

తొలుత స్థానిక యువజన నాయకులు శ్రీ నాగరాజ్ స్వాగతం చెప్పగా, శ్రీ సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

పురానాపూల్

పురానాపూల్‌లో జరిగిన బహిరంగ సభలో నగర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నలం షాహిద్, వి. నాగేశ్వరరావు హైదరాబాదు యువజన నాయకులు శ్రీ వెంకటేశ్ ప్రసంగించారు.

ఫతేనగర్

ఫతేనగర్‌లో జరిగిన బహిరంగ సభలో నగర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నలం షాహిద్, వి. నాగేశ్వరరావు హైదరాబాదు యువజన నాయకులు శ్రీ వెంకటేశ్ ప్రసంగించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె యల్. మహేంద్ర అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.

తరువాత జరిగిన సభలో శ్రీ కె. యల్ మహేంద్ర, నగర యువజన నాయకులు శ్రీ నర్సింగ్, నగర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి నాగేశ్వరరావు, శ్రీ శ్రీనివాస్‌లు ప్రసంగించారు.

ఎర్రగడ్డ

యోగిగడ్డలో జరిగిన సభలో నగర కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ వి నాగేశ్వరరావు యువజన నాయకులు శ్రీ శ్రీనివాస్ ప్రసంగించారు.

ప్రొద్దుటూరులో

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈనెల 21 న కడపజిల్లా ప్రొద్దుటూరులో తాలూకా కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది సభకు 4వేల మంది ప్రజలు హాజరైనారు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ వై ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ 1 14 లో నాన్ యిట్ రష్యాలో అధ్యాపకు సోషలిస్టు మహా విప్లవం లెనిన్ నాయకత్వాన జయప్రదం గావడంతో, దాస్రప్రభావం ఎన్న తాత్కాలికమే అయినప్పటికీ, తత్ఫలితంగా భారతకమ్యూనిస్టుపార్టీ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది అన్నారు.

జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వెంకట్రామరెడ్డి భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల ప్రాముఖ్యతనుగూర్చి వివరించారు

కడపజిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీ వి సుబ్బారెడ్డి, కమ్యూనిస్టుపార్టీ పోరాట చరిత్రను వివరించారు

స్థానిక కమ్యూనిస్టు కార్యకర్త పలా శేషన్న వందన సమర్పణతో సభ ముగిసింది

ప్రొద్దుటూరు తాలూకా తీరంవలె రాజవారిపేట, నిక్కలదిన్నె, అప్పనపేట సంధ్యాలంపేట. చీపాడు, చింతలంపల గ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన బహిరంగ సభలు జరిగాయి

చీపాడు నక్కలదిన్నె గ్రామాల్లో గ్రామ వ్యవసాయ కార్మిక సంఘాలు ఎర్పాటు చేశారు.

వరంగల్ జిల్లాలో సభలు

పసరలో

కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 23 న ములుగు తాలూకా పసర గ్రామములో గ్రామ కమ్యూనిస్టుపార్టీ యువజనసమాఖ్య రైతువ్యవసాయ, కలపహమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది కలపహమాలీ యూనియన్ కార్యదర్శి శ్రీ హెచ్. కిష్టా అధ్యక్షత వహించారు

సభలో జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీవి వెంకట్రాములు, తాలూకా రైతుసంఘ నాయకులు శ్రీ కోట కిష్టారెడ్డి తాలూకా పార్టీ యిన్చార్జి కార్యదర్శి శ్రీ ఎం చూరి సుబ్బారావు తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులు బొప్పా వత్తిరెడ్డి, పి. వెంకట్రామయ్య తదితరులు ప్రసంగించారు

సభలో, అనేక సంవత్సరాలుగా పార్టీలో పనిచేసిన పీ యల్ నాయకులు శ్రీయుతులు దొల్లము గోపయ్య ఓలాది ఎల్లారెడ్డి, దామనేని రామయ్య తదితరులను సన్మానించారు

సభకు ముందుగా శ్రీ ఎదుచూరి సుబ్బారావు అరుణపతాకాన్ని, శ్రీ హెచ్. క్రిష్ణ కలపకార్మిక సంఘ పతాకాన్ని, శ్రీ యల్ రాజన్న యువజన సమాఖ్య పతాకాన్ని ఎగురవేశారు.

గ్రామ సెంటరును సుత్తి, కొడవలి గుర్తులు గల ఎరతోరణాలతో చక్కగా అలంకరించారు.

సైకిల్ దళ ప్రచారం

ఈ నెల 23 న ఉదయం 9 గంటలకు ఎసరలో పార్టీ యువజన ఎతాకాలతో 10 సైకిళ్లతో బయిలుదేరిన ప్రచార దళానికి జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ టి వెంకట్రాములు ప్రారంభించారు

ఈ సైకిల్ ప్రదర్శనకు తాలూకా యువజన సమాఖ్య కన్వీనరు శ్రీ లక్కాకుల రాజన్న నాయకత్వం వహించారు

ఎసర, గోవిందరావుపేట, పస్రాయి పసరగిపురం గ్రామాలలో స్వర్ణోత్సవాల ప్రాధాన్యత గురించి ఈ దళం ప్రచారం చేసింది

కొత్తపల్లిలో

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా మూడు కోట తాలూకా కొత్త గ్రామంలో 2000 మందితో బహిరంగసభ జరిగింది.

ఈ సభకు శ్రీ కొనతం పుల్లయ్య అధ్యక్షత వహించారు,

జిల్లా నాయకులు శ్రీయుతులు యం వెంకట మల్లయ్

మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి రైతు సహాయ గ్రామ పథకం

గడచిన సంవత్సరానికి రసాయనిక ఎరువుల సరఫరా ఎంతో మారింది. గత సంవత్సరంలో ఎరువుల కొరత ఎంతగానో వుంది. తమ కనీస అవసరాలకే సరిగా కూడా రైతులకు ఎరువులు లభ్యం కాలేదు. ఈ సంవత్సరం రసాయనిక ఎరువులను అధికంగా దిగుమతి చేసుకోవడంవల్ల, దేశంలోని ఎరువుల కర్మాగారాల ఉత్పత్తిపెరగడంవల్ల ఎరువుల కొరతదీసినంత పెద్ద సమస్యగాలేదు 1974 జూన్‌నుండి ఇప్పటివరకు ఎరువుల ధరలు వివరీతంగా పెరిగాయి. యూరియా ధరలు దాదాపు మూడికి మూడింతం పెరిగాయి కాంప్లెక్స్ ఎరువుల ధరలు 150 శాతానికి పైగా పెరిగాయి. రసాయనిక ఎరువుల ధరలు పెరగడంవల్ల సేద్యపు ఖర్చులుకూడా బాగా పెరిగాయని రైతులు భావిస్తున్నారు. ఎరువుల వాడికాన్ని తగ్గించడం ద్వారా వ్యవసాయపు ఖర్చులనుకూడా తగ్గించి రాబడి పెంచుకోవచ్చని చాలామంది రైతులు భావించవచ్చు

రసాయనిక ఎరువుల వాడకం లాభదాయకం

రసాయనిక ఎరువుల ధరలు పెరిగిన మాట నిజమే అయినా సేద్యపు ఖర్చులు కేవలం ఇందువల్లనే పెరగలేదు. వ్యవసాయ కూలీల ఖర్చులు ఇతర ఖర్చులు కూడా పెరిగాయి 1973-74 సేద్యపు ఖర్చులను 1974-75 సేద్యపు ఖర్చులతో పోల్చిచూస్తే చాలా ఎకరాల విషయంలో ఈ ఖర్చులు 25 నుండి 40 శాతంవరకు పెరిగాయి ప్రభుత్వం నిర్ణయించిన అహార ధాన్యాల ధరలు స్వల్పంగా పెరిగినా, యితర ఎండు దినుసుల ధరలు నిరుత్సాహకరంగాలేవు ఈ సందర్భంలో రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించలేక పూర్తిగా మానివేయడం సముచితమా? వివిధ ఎరువుల కేంద్రాలనుండి సేకరించిన ప్రయోగాత్మక ఫలితాలనుబట్టి ఎరువులవాడకాన్ని తగ్గించటం లేక మానివేయడం జ్ఞతతో మాడుకున్నతర్కానికాదనితెలుస్తున్నది ప్రస్తుత ధరలలోహాది నిర్ణీత మోతాదులో ఎరువుల వాడకం లాభదాయకమేనని స్పష్టమవుతున్నది. ఎరువుల వాడకంవల్ల ఉత్పత్తి వ్యయం ఏ విధంగా తగుతుందో రైతులు యీ దిగువ వివరాలనుబట్టి గ్రహించవచ్చును. ఆంధ్ర ప్రదేశ్‌లో వరి సేద్యాన్ని గురించి జరిపిన ఎనిది ప్రయోగాలకు సంబంధించిన ఈ దిగువ వివరాలు గమనింపదగినవి:

రసాయనిక ఎరువులను ఉపయోగిస్తే వరిసాగుఖర్చులు తగ్గుతాయి

దిగుబడి	రసాయనిక ఎరువులు వెయ్యకుండా 800కిలోలు ఎకరానికి	సిఫార్సుచేసిన మోతాదులో సగం ఎరువులు వేస్తే 1000 కిలోలు ఎకరానికి	సిఫార్సుచేసిన మోతాదులో ఎరువులు వేస్తే 2400 కిలోలు ఎకరానికి
సాగు ఖర్చులు	ఎకరానికి 880 రూపాయలు	ఎకరానికి 1148 రూపాయలు	ఎకరానికి 1416 రూపాయలు
ఒక క్వింటాలు వరి పండించేందుకు అయ్యే ఖర్చు	110 రూపాయలు	72 రూపాయలు	59 రూపాయలు

పై వివరాలనుబట్టిచూస్తే ఎరువులు వేయకుండా వచ్చే దిగుబడిలు తక్కువ, అతక్కువగా వచ్చినవంటను ఎరువులు నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంట్ ధర క్వింటాల్ 72 రూపాయల చొప్పున రైతు అమ్మితే అతనికి నష్టం కలుగుతుంది సిఫారసు చేసిన ఎరువులలో సగం మోతాదు వాడితే నష్టంరాకపోవడమేకాక 452రూపాయలు ఎకరానికి లాభం వస్తుంది సిఫారసుచేసిన ప్రకారంఅదే పూర్తిమోతాదులో ఎరువులువాడితే ఎకరానికి 984 రూపాయలు లాభం వస్తుంది. ఈ హెచ్చు ధరలలో కూడా నిర్ణయించిన మోతాదులో ఎరువులు వాడితే పంట దినుసుల ధర తగ్గు స్థాయిలోవున్నా లాభదాయకంగానేవుంటుంది

సత్రజని, భాస్వరం, పొటాసియం ఎరువులు నిర్ణీత పాళ్ళు

ఎంటలకు అవసరమైన మూడు ప్రధాన పోషక పదార్థాలు ధరలో సగం తేడాను కూడా మనం ఎదుర్కొనవలసి ఉంటుంది 1974 జూన్‌కు పూర్వం సత్రజని ధర మిగిలా పోషక పదార్థాల ధరకన్న చాలా అధికంగా ఉండేది. సత్రజని కన్న భాస్వరం దాని తర్వాత పొటాసియం పోషక పదార్థాలధరలుతక్కువగా ఉండేవి ప్రస్తుతం భాస్వరం ధర సత్రజని ధరకన్న ఒకటన్నరరెట్లు అధికమైంది పొటాష్ సత్రజని ధరలు మధ్యగా లేదా తగ్గింది మన దేశపు నేలలో సత్రజని కొంత సర్వత్రా ఉంది అందువల్లనే సత్రజని ఎరువులు వాడిన వెంటనే కనిపించే ఫలితాలనుబట్టి సత్రజని ఎరువులపట్ల రైతులు చొరవ చూపుతున్నారు భాస్వరం పొటాష్ లోపంఉన్న నేలల్లో ఈ మూడు పోషక పదార్థాలుగల కాంప్లెక్స్ ఎరువులను వాడితే ఎంతదిగుబడులు పెరగడమే కాకుండా సత్రజనిని పైరుముక్కలు పూర్తిగా వినియోగించుకోవాలని ఇటీవల జరిపిన పరిశోధనవల్ల తెలింది

హెచ్. ఎన్. సుబ్రహ్మణ్యం

సేంద్రియ ఎరువులు వాడితే ఒకటి రెండు పంటలవరకు మామూలు దిగుబడిని కాపాడవచ్చును దీనికి కారణం ఆ మూలలలో ఇంతకుపూర్వం వాడిన భాస్వరం, పొటాసియం ఎరువులు ఎలివేమ్. ఎవో కొన్ని సంవత్సరాలలోతప్ప ఈ ఎరువులు కేవలం సత్రజని ఎరువుల వాడకంవల్ల భూసారం తగ్గి క్రమంగా ఎంట దిగుబడి కూడా తగ్గిపోతుంది అట్టి ఎరువులతో తరిగిన భూమిని సారవంతం చేయడానికి అధిక మోతాదులో ఎరువులను వాడకం సిఫార్సు చేయడం

అంధ్ర వరిశోధన కేంద్రాలనుండి సేకరించిన ఎరువులను బట్టి భాస్వరం ఎరువులు అధిక ప్రయోజనాన్ని ఇస్తున్నట్లు స్పష్టమవుతున్నది.

పొటాష్ లు

రసాయనిక ఎరువులు	దిగుబడి ఎకరాకు కేజీలలో
50 కిలోల సత్రజని	1600
50 ,, ,, 25కిలోలభాస్వరం	2200
50 ,, ,, 25కిలోలపొటాష్	2400

చెడు ఫలితాలు

1 ఎంట నాణ్యాన్ని తగ్గిస్తుంది.
2 తెగుళ్ళు క్రిమికీటకాలు, అనావృష్టి

ఎరువులు వాడకంవల్ల వచ్చే అధిక దిగుబడిని గురించి రైతులకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా వుంది, ఈ సందర్భంగా మూడు ప్రధానాంశాలను గమనించవలసి వుంది

1 ఏయే నేలకు, పంటలకు ఎంతెంత మోతాదుల్లో ఎరువులు వాడాలో అ మేరకే రసాయనిక ఎరువులను వాడి, ఎరువులను అదా చేసుకోవాలి

2 చేలల్లో వేసిన ఎరువులు కొట్టుకుని పోకుండా, సత్రజని రూపంలోనికి మారి నష్టపోకుండా, కలుపు మొక్కలు పెరగకుండా చూచుకోవాలి

3 ఎరువుల వాడకంవల్ల ఉత్పత్తి పెరగడానికి అవసరమైన సేద్యపు ఎద్దడులను అనుసరించాలి.

రైతు సహాయ గ్రామ పథక కార్యక్రమం

పైన పేర్కొన్న మూడు ప్రధానాంశాలను గుర్తించి రైతుల్లో ప్రచారంచేసి వారికి రసాయనిక ఎరువుల వాడకం, ఇతర సేద్యపు ఎద్దడుల గురించి తెలియజేయడానికి మద్రాస్ ఫర్టిలైజర్స్ వారు రైతు సహాయ గ్రామ పథకాన్ని రూపొందించారు

1975-76 ఈ కార్యక్రమాన్ని అమలు పరచడానికై ఆంధ్రప్రదేశ్‌లో ఈ దిగువ గ్రామాలను ఎన్నిక చేశారు.

జిల్లా	తాలూకా	గ్రామం
గుంటూరు	పొన్నూరు	పద్మలతాడిపర్రు
	నరసరావుపేట	జొన్నలగడ్డ
చిత్తూరు	పుత్తూరు	చేగుంట
కడప	కడప	అలంగానిఎలి
కర్నూలు	కర్నూలు	జి సింగవరం
నల్గొండ	మిర్యాలగూడెం	త్రిపురారం
నెల్లూరు	ఇందుకూరుపేట	కొత్తపాలెం
కృష్ణా	గన్నవరం	నందమూరు

ఈ గ్రామాల్లో నీటి సౌకర్యంతో పండించే కాయ ధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, ప్రత్తి యీ కార్యక్రమం క్రిందికి వస్తాయి ఈ గ్రామాలలో రైతు కుటుంబాలు 200 నుండి 500 దాటివున్నాయి. వీరంతా సన్నకారు లేక మధ్యతరగతి రైతులు

ఈ కార్యక్రమంలోని ప్రధానాంశాలు

1 ప్రతి రైతుకు అతని గత వరుసల ప్రాతిపదికగా ఎంట దిగుబడిని అధికం చేయడానికై క్షేత్ర పథకాన్ని సిద్ధం చేసి ఇస్తారు,

2 భూసార పరీక్ష ననుసరించి చేసే పంటల క్రమాన్ని బట్టి భూములకు తగిన ఎరువులను సిఫారసు చేస్తారు

3 ప్రదర్శన క్షేత్రాల ద్వారా రైతులను ఉద్యమరీతిగాను వ్యక్తిగతంగాను కలుసుకొని రైతులకు సేద్యపు ఎద్దడులనుగురించి ఎరువులను సక్రమంగా వాడటం గురించి ప్రతిపంటకు ఏయే ఎరువులనుఎంత వాడితే ఉత్పత్తిని పెంచవచ్చో తెలియ చేస్తారు.

1974-75 లో తమిళనాడులో చేపట్టిన ఈ కార్యక్రమంలో గడించిన అనుభవాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తొలిదశలో ఈ కార్యక్రమం క్రింద తమిళనాడులో 21 గ్రామాలను ఎన్నికచేసి రైతులలో వ్యవసాయ విజ్ఞాన ప్రచారాన్ని జయవంతంగా చేశారు రైతులు, తోడిదిన విషయాలను గ్రహించి కొత్త ఎద్దడులను అనుసరిస్తున్నారు ఫలసాయం పెరిగింది ఎంపికచేసిన గ్రామాలలో రైతుల ఆదాయం కూడా ప్రోత్సాహకరంగా పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో కూడా మా కృషి వల్ల ఫలితంకాగలదని ఆశిస్తున్నాం.

జూలియట్ క్యూరీ శాంతి పతకం

అంతర్జాతీయ, జాతీయ సంస్థలూ, వివిధ దేశాలకు చెందిన రాజకీయ వేత్తలూ, తదితర ప్రముఖులూ శాంతిని, అంతర్జాతీయ మైత్రీ భావాన్ని పటిష్ఠపరచేందుకు చేసిన విశిష్ట కృషికిగాను సమర్పించబడే అత్యున్నత బహుమతి ఫ్రెడరిక్ జూలియట్ క్యూరీ బంగారు శాంతి పతకం ప్రసిద్ధ ఫ్రెంచి శాస్త్రవేత్త మానవతావాది, ప్రపంచ శాంతి సమితి సంస్థాపకుడూ 1950 నుండి తన మరణించేవరకూ దాని అధ్యక్షుడు అయిన ఫ్రెడరిక్ జూలియట్ క్యూరి గౌరవార్థం, ప్రపంచ శాంతి సమితి ఈ బహుమతిని ప్రారంభించింది.

ఈ స్వర్ణ శాంతి బహుమతిని పొందిన అంతర్జాతీయ ప్రజా స్వామ్య సంస్థలూ వివిధ ట్రేడ్ యూనియన్ల సమాఖ్య అంతర్జాతీయ ప్రజాతంత్ర మహిళా సమాఖ్య, ప్రపంచ యువజనసమాఖ్య వున్నాయి.

ఈ బహుమతి పొందిన రాజకీయ వేత్తల్లో చిలీ అధ్యక్షుడు కీ॥ శే॥ సాల్వాడార్ అలెండే వున్నారు. వలసవాదులచే హత్యకావింపబడిన గినీ కేప్‌వర్డీదీవులకు సంబంధించిన ఆఫ్రికన్ ఇండిపెండెన్స్‌పార్టీ ప్రధాన కార్యదర్శి అమిల్కార్ కాబ్రాల్ వున్నారు క్యూబా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి, క్యూబా విప్లవ ప్రభుత్వ ప్రధాన మంత్రి ఫైడల్‌కాస్ట్రో వున్నారు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వున్నారు. బంగ్లాదేశ్ అధ్యక్షులు కీ. శే. ముజీబుర్ రహ్మాన్ వున్నారు. జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ ప్రథమ కార్యదర్శి ఎరిక్ హోనెకర్ వున్నారు బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి మంత్రిమండలి అధ్యక్షులు తోడర్ జివికోవ్ వున్నారు మంగోలియన్ పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ప్రథమ కార్యదర్శి రిపబ్లిక్ ప్రెసీడియం అధ్యక్షులూ యుంజగిన్ సెడెంబాల్ వున్నారు

పోలిష్ యునైటెడ్ వర్కర్స్‌పార్టీ ప్రథమ కార్యదర్శి ఎడ్వర్డ్ గైరెక్, జెకోస్లొవాక్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి, జెకోస్లొవేకియా అధ్యక్షుడూ గుస్టావ్ హుసాక్, పాలస్తీనా విముక్తి సంస్థ అధ్యక్షుడు యాసర్ అరాఫత్, అంగోలా ప్రజారిపబ్లిక్ అధ్యక్షుడూ, అంగోలా విముక్తి ప్రజా ఉద్యమం అధ్యక్షుడూ అగస్టినో నెటో ఉన్నారు.

1967 లో ప్రపంచ శాంతి సమితి, ఫ్రెడరిక్ జూలియట్ క్యూరీ స్వర్ణశాంతి పతకాన్ని సోవియట్ శాంతి సంఘానికి బహూకరించింది.

శాంతికోసం అవిరామ కృషి జరిపి సందడుకుగాను, ఈ సంవత్సరం ఈ బహుమతి సోవియట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్‌కు సమర్పించబడింది.

ముచ్చటైన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్



వ్యవసాయ రంగం

రాబీ వరి పండించే రైతులకు సూచనలు

(1) రాబీ వరి నారు మళ్ళు పోసిన ప్రాంతాలలో యీ నారుమళ్ళను ఎలుకల బారి నుండి కాపాడుకోవటానికి అవసరమైన శ్రద్ధ వహించాలి ఈ ఎలుకలు నారు మళ్ళలోని నారు మొక్కలను కత్తిరించి వాటిని బొరియల్లోకి ఈడ్చుకొనిపోయి నష్టం కలుగజేస్తాయి. కాబట్టి యీ ప్రాంతాలలో యీ ఎలుకలు ఆశించి వున్న చోట్ల వెంటనే వీటి నివారణ కార్యక్రమాన్ని చేపట్టాలి. పొలాల్లోని ఎలుకలను నివారించడానికి జింక్ ఫాస్ఫైడ్ మందును ఆహారంతో కలిపి ఎరగా పెట్టే పద్ధతినిగాని అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్ళలను ఎలుకల బొరియల్లో వేసి వీటిని నిర్మూలించే పద్ధతిని గాని అనుసరించవచ్చు

(2) పెట్ట ప్రాంతాలలో ప్రత్తి పైరును వేసినచోట్ల ఇప్పుడు ప్రత్తిని ఏరటం ప్రారంభమైనది ఈ ప్రాంతాలలో ప్రత్తిని ఏరేటప్పుడు కొన్ని విషయాలను గమనించటం అవసరం. సాధారణంగా ప్రత్తిని ఉదయంపూట మంచు ఎక్కువగా లేనప్పుడు ఏరటం మంచిది మంచు తక్కువగా వున్నప్పుడు ఆ మంచు పూర్తిగా ఎండిపోయిన తరువాతనే ప్రత్తిని ఏరవచ్చు ఏరేటప్పుడు పుడుగులు, తెగుళ్ళవల్ల నష్టపడిన ప్రత్తిని, మంచిప్రత్తినివిడివిడిగా వుంచాలి ఈవిధంగా వుంచితే మంచి ప్రత్తి నాణ్యం చెడకుండా వుండి దానికి ధర ఎక్కువగా వస్తుంది. మొదటిసారి రెండవసారి ఏరిన ప్రత్తిని ఎడిగా వుంచి అమ్మటం లాభదాయకంగా వుంటుంది ప్రతిసారి ప్రత్తి ఏరిన తరువాత పైరుకు నీడ కట్టటం అవసరం ఏరిన ప్రత్తిని నీడలో ఆరకట్టి జాగ్రత్తగా నిల్వచేసుకోవాలి

(3) మామిడిచెట్లు ఇప్పుడు పూతకువచ్చే సమయం. కాబట్టి ఈ చెట్లను ఈ సమయంలో ఎక్కువగా ఆశించే తెనె మంచు పుడుగుల నివారణకు అవసరమైన చర్యలను తీసుకోవాలి దీని నివారణకు యాభై శాతం డి డి టి పొడిని ఎకరానికి మూడు నుండి నాలుగు కేజీలను గాని ముప్పైశాతం ఎండోసల్ఫాన్‌ను ఎకరానికి తొమ్మిదివందల మిల్లీలీటర్లనుగాని, యాభై శాతం పెని టోథియాన్‌ను ఎకరానికి అరవందల మిల్లీలీటర్లనుగానీ, యాభై శాతం మలాథియాన్‌ను ఎకరానికి పెయ్యి మిల్లీలీటర్లను గాని నీటిలో కలిపి ఈ చెట్లమీద చల్లాలి మామిడి చెట్లను ఇదే సమయంలో బూడిద తెగులు కూడా ఆశించే అవకాశముంది. కాబట్టి తెనె మంచు పుడుగు నివారణకు ఎర్రే మందుతోనాటు నీటితో కలిగే గంధకం పొడిని ఎకరానికి రెండు కేజీల చొప్పున కలిపి దర్లితే ఈ బూడిద తెగులు కూడ అరికట్టబడుతుంది

నాట్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1 రబీ వరి నాట్లు వేయటానికిగాను ఇప్పుడు చాలా ప్రాంతాలలో పొలాన్ని బాగా దమ్ముచేసి తయారు చేస్తున్నారు ఈ ప్రాంతాలలో దమ్ములో పప్పు అను ఎరువు వంటి సేంద్రియపు పెరుపులు వాడటం వల్ల ఇది పొలంలో బాగా చిమ్ముటానికి తగినంత వ్యవధి వుండదు. కనుక దీనిని దమ్ములో వేయకూడదు ఇక ఈ పైరుకు వాడే రసాయనిక ఎరువు విషయం ఎరిలిస్తే ఈ పైరుకు సాధారణంగా దమ్ములోనే ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే పైరు సక్రమంగా ఎదగడానికి దిగుబడులను బాగా యివ్వడానికి పైరుకు సత్రజని ఒక్కటే సరిపోదు దీనితోపాటు భాస్వరం పొటాష్ ఎరువుల వాడకంకూడ అవసరమని రైతులు గ్రహించాలి. ఈ ఎరువుల్ని భూసార పరీక్షాఫలితాలనుబట్టి వాడటం లాభదాయకంగా వుంటుంది దమ్ములో వేయటానికి నూటి ఎరువులకు బదులు సంకిష్ట ఎరువులను వాడటం మంచిది ఎందుకంటే ఈ సంకిష్ట ఎరువుల్లో పైరుకు కావలసిన సత్రజని, భాస్వరం, పొటాష్ ధాతువులు మూడుకూడ ఒకేసారిగా లభ్యమవుతాయి ఈ ఎరువులో ఈ మూడు ధాతువులను ఎవిధ మోతాదులలో కలిగివుండి మార్కెట్టులో ఎలభంగా లభ్యమవుతున్నాయి కూడా అందువల్ల వరిపైరుకు దమ్ములో వేయటానికి సంకిష్ట ఎరువులను వాడటం శ్రేయస్కరంగా వుంటుంది

ఎరువులను యీ పైరుకు సక్రమంగా కొంత భాగం రసాయనిక ఎరువులను వేసే అలవాటుంది. ఈ ఎరువుల్ని చాలా ప్రాంతాలలో నూటి ఎరువుల రూపంగా వాడుతున్నారు. అందులో కొన్ని ప్రాంతాలలో ఎక్కువ సత్రజని ఎరువుల వాడకం ఎక్కువగా వున్నది. సందర్భంలో వరి పండించే రైతులు వాడటం అనేది కూడ ముఖ్యంగా గమనించవలసిన అంశం అంటే వీటిని పరైన పాళ్ళలో సకాలంలో పరైన పద్ధతిలో వేయటం వల్లనే యివి పైరునకు బాగా వినియోగపడి, తద్వారా దిగుబడులను ఎక్కువగా పొందేందుకు వీలవుతుంది. దిగుబడు సత్రజనిని పైరుకు బాగా అందేందుకు సత్రజనుమైన ఎరువుల వాడకంతోపాటు యితర సాగు పర్యవహణ పద్ధతులలో కూడ తగిన మెలకువలను పాటించడం అవసరం.

(ఆ ప్ర ప్ర. వ. పి గ)

'సోషలిజం వినా మార్గం లేదు'

—బాబూజా

న్యూఢిల్లీ, డిసెంబరు 28

పేదరికం, నిరుద్యోగం మన ప్రజల దీనస్థితిని తొలగించడానికి సోషలిజంతప్ప మరో మార్గంలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి కె. బారువా స్పష్టంచేశారు

ఎ ఐ సి సి సభలసందర్భంగా ప్రచురించబడిన జవహర్‌లాల్ నెహ్రూ సోషలిజానికి కాంగ్రెస్ ఎలా నిర్దేశించు" అనే గ్రంథానికి ఆయన ముందుమాట రాశారు.

సోషలిజం రావాలంటే 'భూములపైన పరిశ్రమలపైనా స్వార్థపరుల్ల ఎట్టుం, హ్యూడల్, నియంత్రణల్ని వ్యవస్థనూ అంతం చేసే విస్తృతమైన విప్లవకర మార్పులు రాజకీయ సామాజిక వ్యవస్థల్లో రావాలి' అని తెలిపారు.

ఈ గ్రంథం ద్వితీయ సంపుటిని పార్లమెంటు సభ్యులు శ్రీ హెచ్ డి మాలవీయా రూపొందించారు

"సమాజంలో పోషలిస్టు పునర్వ్యవస్థీకరణ అనివార్య మనే విషయం మనకు స్పష్టంగా తెలియకపోతే గందరగోళం కాక తప్పదు' అని బరువా పేర్కొన్నారు.

సోషలిజంపై కాంగ్రెస్ సిద్ధాంతం గురించి కాంగ్రెస్ వాదులలో అత్యధికులకు తెలియక పోవటం వల్లనే సంకుచితమైన వ్యక్తిగత వ్యవహారాలలో మునిగిపోతున్నారన్నారు.

శ్రీమతి గాంధీ గురించి రాయడానికేవ్యవధిలేదు అనే యింకా చరిత్రను సృష్టిస్తూనే ఉన్నారు భవిష్యత్ చరిత్రకారులు దాని అంచనా చేయాలి' అని రాశారు

ప్రధాని ప్రకటనకు నిజలింగప్ప హర్షం

బెంగుళూరు డిసెంబరు 29

రాష్ట్రాంగంలో మార్పులు తీసుకరావడానికి ప్రజాతీర్పు అనుసరించి ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి చేసిన ప్రకటనపట్ల సిండికేట్ నాయకులు శ్రీ నిజలింగప్ప హర్షం వ్యక్తం చేశారు

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డాయ్‌ఫోలిటాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది

జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే చర్య గల్గినది.
విస్తృత-చర్య గల్గినది—
100% పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది
దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
విత్తనాలపై వేయవచ్చును
ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి:
రాలీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001.



DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide

OBM-3132 R TEL

మొగల్తూరు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా మొగల్తూరు గ్రామ పంచాయతీకి యీ దిగువ సామానులు సప్లయి చేయుటకు, సీలుచేసిన టెండర్లు వారికెయిచ్చి చూపబడిన, దరావత్తులతెల్లించిది 5-1-76 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3-00 గంటల వరకు మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచే స్వీకరింపబడి అదే రోజు 3-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున సదరు టెండర్లు తెరువబడును టెండరు షరతులు, ఏవరములు పంచాయతీ ఆఫీసు ఎనిచేయు వేళలందు తెలుసుకొనవలెను.

వ నెం.	సరకు వివరం	కట్టవలసిన దరావత్తు
1	నిబ్బంది యూనిఫారము దుస్తులు సప్లయి చేయుట	రు 20/-
2	ఆరోగ్య సిబ్బందికి వాడుస్త్రీలు సప్లయి చేయుట.	రు. 5/-
3	లారీ సి. వి టైపులు, విపర సైజులలో సప్లయి చేయుటకు (ఎఖుల్యూషు కారిచే ఆప్రూవ్ కాబడిన కంపెనీలనుండి మాత్రమే)	రు 100/-

(సం.) పి. వెంకన్న,
కార్యనిర్వాహణాధికారి,
గ్రామ పంచాయతీ, మొగల్తూరు.

మొగల్తూరు,
24-12-1975

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్స్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు; ఎడిటర్: సి. రామచారి; ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004. R. No 1138/57.